జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం, 01 ఏప్రిల్ 2025 | సంపుటి: 18 | సంచిక: 24 | పేజీలు: 12 | వెల: రూ.5

RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , చైత్రమాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , సూర్యోదయం : 06:14 AM , సూర్యాస్తమయం : 06:32 PM. దిన ఆనందాది యోగము : ముసల యోగము, ఫలితము: దుఃఖదాయకమైనది.

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ప్రధాని ప్రైవేట్ సెక్రటరీగా నిధి తివారీ

### విదేశాంగ విధానంలో పట్టున్న అధికారి

న్యూఢిల్లీ,మార్చి31(ప్రజాజ్యోతి): విదేశాంగ విధానంలో మంచి పట్టు ఉన్న ఇండియన్ ఫారెన్ సర్వీస్ అధికారినిధి తివారీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రైవేట్ సెక్రటరీగా నియమితులయ్యారు. వివిధ హోదాల్లో

మిగతా1 2లో..

## మళ్లీ పెరిగిన టోల్‌చార్జీలు

### నేటి నుంచి అమల్లోకి రానున్న నిబంధనలు

హైదరాబాద్, మార్చి31(ప్రజాజ్యోతి): హైదరాబాద్ ఔటర్ రింగ్‌రోడ్డుపై టోల్ చార్జీలు మరోసారి పెరిగాయి. పెరిగిన చార్జీలు ఏప్రిల్ 1 నుంచి అమలులోకి వస్తాయని ఐఆర్‌బీ ఇన్‌ఫ్రా లిమిటెడ్ సంస్థ వెల్లడించింది. హెచ్?ఎండీఏ పరిధిలోని హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ నిర్వహణలో ఉండే ఓఆర్ఆర్‌ను ఐఆర్?బీ సంస్థ రెండేండ్ల క్రితం 30 ఏండ్ల కాలానికి లీజు తీసుకుంది. నిబంధనల ప్రకారం ఏటా 5 శాతం వరకు

మిగతా 2లో..

# వర్సిటీ భూముల అమ్మకంపై విద్యార్థుల ఆందోళన

- హెచ్‌సీయూ వర్సిటీ వద్ద భారీ బందోబస్తు
- స్టూడెంట్స్‌పై పోలీసుల లాఠీచార్జ్
- హెచ్‌సియూ భూములు అన్యాక్రాంతం చేయొద్దు
- హెచ్‌సీయూ రిజిస్ట్రార్ కీలక ప్రకటన
- భూములు అమ్మి రాష్ట్రాన్ని పాలిస్తారా..?
- హెచ్‌సీయూలో స్టూడెంట్స్‌పై లాఠీచార్జ్ దారుణం
- పోలీసుల చర్యలతో భయానక వాతావరణం
- విద్యార్థులంటే ప్రభుత్వానికి మానవత్వం లేదా?
- బీజేపీ కేంద్రమంత్రి బండి సంజయ్ ఆగ్రహం
- హెచ్‌సియూ భూమలు వేలం తగదు
- పర్యావరణహితం కోసం వాటిని కాపాడాలి
- ప్రభుత్వానికి ఎక్స్ వేదికగా కిషన్‌రెడ్డి సూచన
- మొండిగా వెళితే అడ్డుకుంటామన్న ఈటల



హైదరాబాద్, మార్చి31(ప్రజాజ్యోతి): విద్యార్థుల ఆందోళన నేపథ్యంలో యూనివర్సిటీ మెయిన్ గేట్ వద్ద సెక్యూరిటీ పెంచారు. యూనివర్శిటీ లోపల బయట భారీగా పోలీసుల మోహరించారు. వర్సిటీ భూములను చదును చేయడాన్ని ఆపాలంటూ విద్యార్థులు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో పోలీసులు భద్రతను పెంచారు. యూనివర్సిటీలోని 400 ఎకరాలను బుల్డోజర్లతో చదును చేసేందుకు యత్నించడంతో విద్యార్థి సంఘాలు, యూనివర్సిటీ సిబ్బంది భగ్గుమన్నాయి. యూనివర్సిటీ భూములను చదును చేయడాన్ని ఆపాలంటూ స్టూడెంట్స్ గళమెత్తారు. దీంతో నిన్న రాత్రి యూనివర్శిటీ పరిసరాలు రణ రంగంగా మారాయి. రాత్రి యూనివర్శిటీ వద్ద ఉద్రిక్తత నేపథ్యంలో పలువురు విద్యార్థులను పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ చేసిన విద్యార్థులను, విద్యార్థి నేతలను రాత్రి 10 తర్వాత విడుదల చేశారు. సోమవారం కూడా ఆందోళనలు కొనసాగే అవకాశం ఉన్న నేపథ్యంలో పోలీసులు అలెర్ట్ అయ్యారు. హెచ్‌సీయూ వద్ద పోలీసులు భద్రతను కొనసాగిస్తున్నారు. యూనివర్సిటీకి సంబంధించిన ప్రధాన ద్వారంతో పాటు సెంట్రల్ యూనివర్సిటీ లోపల కూడా పోలీసులు బందోబస్తు

మిగతా 2లో..

## హెచ్‌సీయూ భూముల అమ్మకం దుర్మార్గం

- కోర్టు తీర్పురాగానే అమ్మకానికి సిద్ధం
- విద్యార్థుల పోరాటం అభినందనీయం
- భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

హైదరాబాద్,మార్చి31(ప్రజాజ్యోతి): హెచ్‌సియూ భూములు అమ్మకాన్ని కెటిఆర్ తీవ్రంగా తప్పు పట్టారు. తున్నారని ప్రభుత్వాన్ని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. హైదరాబాద్‌లో హెచ్‌సీయూ పరిసర ప్రాంతాలే కాస్త ఆక్సిజన్ ఇచ్చే ప్రాంతాలుగా ఉన్నాయని అన్నారు. 400 ఎకరాలు అమ్మి.. రూ.30వేల కోట్లు రాబట్టుకోవాలని అధికార పార్టీ నేతలు చూస్తున్నారని విమర్శించారు. ఫ్యూచర్ సిటీలో 50వేల ఎకరాలు సిద్ధం చేస్తూ.. ఈ 400 ఎకరాలు ఎందుకని ప్రశ్నించారు. హైకోర్టులో

మిగతా 2లో..



# హైదరాబాద్‌లో వాన్‌గార్డ్ పెట్టుబడులు

### గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ ఏర్పాటుకు సుముఖం

### సీఎం రేవంత్‌తో సంస్థ ప్రతినిధుల భేటీ

హైదరాబాద్,మార్చి31(ప్రజాజ్యోతి): ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మక సంస్థలలో ఒకటైన వాన్‌గార్డ్ కంపెనీ హైదరాబాద్‌లో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (ఏఈఈ) ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. మన దేశంలో వాన్ గార్డ్ నెలకొల్పే తొలి జీసీసీ ఇదే కావటం విశేషం. వాన్ గార్డ్ ప్రతినిధి బృందం సోమవారం ఉదయం బంజారాహిల్స్ లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో భేటీ అయింది. వాన్‌గార్డ్ సీఈఓ సలీం రాంజీ, ఐటీ- డివిజన్ సీఐఓ, ఎండీ నితిన్ టాండన్, చీఫ్ హెచ్ఆర్ ఆఫీసర్ జాన్ కౌచర్, జిసిసి-వాన్‌గార్డ్ ఇండియా హెడ్ వెంకటేష్ నటరాజన్

మిగతా 12లో..

## రాజీవ్ యువ వికాస్ పథకం గడువు పొడిగింపు

- 5నుంచి 14 వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటన
- అధికారులతో వీడియో భట్టి వీడియో కాన్ఫరెన్స్

హైదరాబాద్,మార్చి31(ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తు చేసుకునే గడువును ఈ నెల 5వ తేదీ నుండి 14వ తేదీ వరకు పొడిగించినట్లు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు.రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తుందని, అధికారులు అప్రమత్తంగా ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఆదేశించారు. సోమవారం ప్రజా భవన్ నుంచి ఆయన చీఫ్ సెక్రటరీ, సెక్రటరీలు, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు దిశానిర్దేశంచేశారు. నిరుద్యోగ యువత వారి కాళ్లపై వారు నిలబడాలన్న మహోన్నత ఆశయంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం

మిగతా 2లో..




## 2న ఢిల్లీలో బీసీ సంఘాల ధర్నా

- 42శాతం రిజర్వేషన్ల ఆమోదానికి డిమాండ్
- ధర్నాలో పాల్గొననున్న రాహుల్ గాంధీ
- ధర్నా కోసం ఢిల్లీ వెళ్లనున్న రేవంత్ రెడ్డి, భట్టి

హైదరాబాద్,మార్చి31(ప్రజాజ్యోతి): తెలంగాణలో బీసీల రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ శాసన సభ ఆమోదించిన బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించాలని ఏప్రిల్ 2న ఢిల్లీలో బీసీ సంక్షేమ సంఘాలు మహాధర్నాకు పిలుపునిచ్చాయి. ఈ మహాధర్నాలో ఏఐసీసీ అగ్రనేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఏఐసీసీ నేతలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,


మిగతా 12లో..

## హెచ్‌సీఏ, సన్‌రైజర్స్ వివాదం

### విజిలెన్స్ విచారణకు ఆదేశించిన సీఎం రేవంత్

హైదరాబాద్,మార్చి31(ప్రజాజ్యోతి): హైదరాబాద్ క్రికెట్ సంఘం, సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య జరుగుతున్న వివాదం ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కాంప్లిమెంటరీ పాస్‌లు కోసం హెచ్‌సీఏ ఉన్నతాధికారులు ఎస్ఆర్‌హెచ్ ఫ్రాంఛైజీని బెదిరిస్తున్నారనే ఆరోపణలు వచ్చాయి. ఈ కారణంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ హోమ్ గ్రౌండ్ ఉప్పల్ స్టేడియాన్ని వదిలిపెట్టే అవకాశం ఉందని

మిగతా 12లో..



## ఈనెల 14న పబ్లిక్ హాలిడే

హైదరాబాద్, మార్చి31(ప్రజాజ్యోతి): డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ జయంతి రోజు ఏప్రిల్ 14న ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం పబ్లిక్ హాలిడేగా ప్రకటించింది. సమాజానికి, రాజ్యాంగానికి ఆయన చేసిన కృషికి గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం ఈ మేరకు ప్రభుత్వ సెలవుదినంగా ప్రకటించింది. ఈ విషయాన్ని వెల్లడిస్తూ కేంద్ర సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు పెట్టారు. రాజ్యాంగ నిర్మాత, సమాజంలో

మిగతా 12లో..



## భక్తి ప్రపత్తులతో రంజాన్ వేడుకలు

వరంగల్, మార్చి31(ప్రజాజ్యోతి): రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని వివిధ ప్రాంతాల్లోని ఈద్గాలు, మసీదులను ప్రార్థనల కోసం సిద్ధం చేశారు. వివిధ ప్రాంతాల్లో గల ఈద్గాల వద్ద ప్రార్థనల కోసం చేసిన ఏర్పాట్లను పోలీసులు, ఇతర శాఖల అధికారులు పర్యవేక్షించారు. ప్రజలంతా సోదరభావంతో పండుగను నిర్వహించుకోవాలని నాయకులు, అధికారులు కోరారు. అలాగే ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ క్రమంలో వరంగల్ ఈద్గాలు మసీదులో రంజాన్ సందడి నెలకొంది. ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారు. మంత్రి కొండా సురేఖ ఈద్గా ప్రార్థనల్లో పాల్గొన్నారు. అలాగే హనుమకొండ బొక్కలగడ్డ ఈద్గా ప్రార్థనల్లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. మహబూబాబాద్, ములుగు, జనగామ, భూపాలపల్లి జిల్లా కేంద్రాల్లోనూ మసీదులు, ఈద్గాలు ముస్లింలతో కిక్కిరిసిపోయాయి.

# ప్రజారోగ్యానికి 64వేల కోట్లు ఖర్చు

### దారిద్ర్యరేఖ నుంచి 25 కోట్ల మందికి విముక్తి

### హిమాచల్ పర్యటనలో హోంమంత్రి అమిత్ షా




సిమ్లా,మార్చి 31(ప్రజాజ్యోతి): ప్రజారోగ్యం కోసం కేంద్ర ప్రభుత్వం 64 వేల కోట్లు ఖర్చు చేసినట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడించారు. సోమవారం హర్యానా హిసార్‌లో జరిగిన మహారాజా అగ్రసేన్ మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అమిత్‌షా మోడీ ప్రభుత్వ విజయాలను ప్రస్తావించారు. గత పదేళ్లలో మోడీ ప్రభుత్వం 25 కోట్ల మందిని దారిద్ర్యరేఖ నుంచి బయటకు తీసుకొచ్చింది. 20 కోట్ల మందికి ఆశ్రయం కల్పించడానికి నాలుగు కోట్ల ఇళ్లను నిర్మించాం. 81 కోట్ల మందికి నెలకు ఐదు కిలలో ఉచిత రేషన్‌ను కేంద్ర ప్రభుత్వం అందించిందని ఆయన అన్నారు. 2014 వరకు 12 కోట్ల కుటుంబాలకు టాయిలెట్ సౌకర్యాలు లేవు. రాష్ట్రంలో ప్రతి ఇంటికి టాయిలెట్లు-అందించిన రాష్ట్రంగా హర్యానా నిలిచింది. దానికి హర్యానా

మిగతా 2లో..

## ఆఫ్‌షోర్ మైనింగ్‌తో తీవ్ర నష్టం

### తీరప్రాంత జీవజాలానికి ముప్ప ప్రధానికి రాసిన లేఖను విడుదల చేసిన రాహుల్

న్యూఢిల్లీ,మార్చి 31(ప్రజాజ్యోతి): కేరళ, గుజరాత్, అండమాన్ నికోబార్ దీవులలో ఆఫ్‌షోర్ మైనింగ్‌కు టెండర్లను రద్దు చేయాలని కోరుతూ లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ప్రధాని మోడీకి ఇటీవల లేఖ రాశారు. మార్చి 25న రాసిన లేఖ

మిగతా 12లో..

## స్థానిక ఎన్నికల్లో బీజేపీ గెలవాల్సిందే

- స్థానిక సంస్థల బలోపేతం బిజెపికే సాధ్యం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

హైదరాబాద్,మార్చి31(ప్రజాజ్యోతి): కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి కుట్రలు చేసినా తెలంగాణలో ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలను గెలుచుకున్నామని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రచారం చేసినప్పటికీ, ఓటర్లు బీజేపీకి మద్దతు తెలిపారని ఆయన వ్యాఖ్యానించారు. నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన బీజేపీ ఆఫీస్ బేరర్స్ మీటింగ్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ ఈటల రాజేందర్ సహా ముఖ్యనేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక సంస్థలు బలపడాలంటే బీజేపీ గెలవాలనే నినాదంతో బీజేపీ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతుందని తెలిపారు కిషన్ రెడ్డి. కేంద్రం ఇచ్చే నిధులు తప్ప గ్రామ పంచాయితీలకు కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ఏమాత్రం చేయలేకపోయాయని కిషన్ రెడ్డి ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం

మిగతా 12లో..

## సేవా స్మారక పురస్కారం



**నార్నూర్ మార్చ్ 31(ప్రజా జ్యోతి :** ఉట్నూర్ సాహితీ వేదిక మరియు దేవకియా సాహితీ సేవా ఫౌండేషన్ ఉట్నూర్ ఆధ్వర్యంలో తెలుగు సంవత్సరాది విశ్వావసు నామ సంవత్సర సందర్భంగా ఆదివారం ఉట్నూర్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో నిర్వహించిన, ఉగాదికి ఉట్నూరు పుస్తకావిష్కరణ- కవి సమ్మేళనం లో భాగంగా నార్నూర్ మండలానికి చెందిన మిలింద్ కంబ్లే అందిస్తున్న సేవలను గుర్తించి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ చేతులు మీదుగా వారిని సత్కరించి ప్రశంస పత్రాన్ని అందించడం జరిగింది. మిలింద్ కంబ్లే గత కొన్ని సంవత్సరాలుగా సామాజిక సేవతో పాటు విద్యారంగంలో ఉత్తమ ఉపాధ్యాయునిగా రాణిస్తున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రశంస పత్రాన్ని అందించడం జరిగిందని ఉట్నూర్ సాహితీ వేదిక మరియు దేవకియా సాహితీ సేవా ఫౌండేషన్ నిర్వాహకులు బంకట్ లాల్ తెలిపారు. సమాజంలో మంచి సేవలను అందిస్తున్న వారిని గుర్తించి వారిని ప్రోత్సహించి మరెన్నో సేవా కార్యక్రమాల్లో పాల్గొనే విధంగా సత్కరించి ప్రశంస పత్రాలను అందించడం జరుగుతుందని ఉట్నూర్ సాహితీ వేదిక మరియు దేవకియా సాహితీ సేవా ఫౌండేషన్ అధ్యక్షులు పవన కోకిల బంకట్ లాల్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ యువకుల్లో ఉత్సాహాన్ని పెంపొందించడానికి కృషి చేస్తున్నామని వారు తెలిపారు . యువకులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగించుకొని వారిలో ఉన్న కళా నైపుణ్యాన్ని సమాజానికి ఉపయోగపడే విధంగా చాటి చూపాలని వారు కోరారు. ఇట్టి కార్యక్రమంలో వెడ బొజ్జు పటేల్ ,కవన కోకిల జాదవ్ బంకట్ లాల్ గారు ఉట్నూర్ సాహితీ వేదిక అధ్యక్షులు, ఎల్పూర్ సాహితీ వేదిక గౌరవ అధ్యక్షులు,రాథోడ్ భీంరావ్ నాయక్,గోపగాని రవీందర్ ప్రముఖ కవి,డా మెస్రం మనోహర్, ఏనె వ్యవస్థాపకులు మర్సకొల తిరుపతి,కట్ట లక్ష్మణాచారి, శ్రావణ్ రాథోడ్,కొండగుర్ల లక్ష్మయ్య,ముంజం జ్ఞానేశ్వర్, అతిథులు ఇందల్ సింగ్ బంజారా,మర్సకోల సరస్వతి,తొడసం కైలాష్, తదితరులు ఉన్నారు.

## వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తూ నిరసన

- స్వాతంత్ర్య భారత దేశంలో అందరూ సమానమే
- నల్లని దుస్తులు ధరించి ఈద్గా వద్ద నిరసన
- వక్ఫ్ ఆస్తులపై మోడీ కుట్ర
- బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలి
- బీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు మజర్







**బోథ్, మార్చి 31 (ప్రజా జ్యోతి) :** కేంద్ర ప్రభుత్వం మోడీ 3.0 లో భాగంగా ఆగస్టు 8 2024 న పార్లమెంటులో ముస్లింలకు వ్యతిరేకంగా వక్ఫ్ సవరణ బిల్లును ప్రవేశపెట్టడాన్ని నిరసిస్తూ సోమవారం బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా నాయకులు మజర్ నల్ల కుర్త ధరించి తన కుటుంబ సభ్యులకు నల్ల బ్యాచిలు కట్టి రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గాహ్ కి చెర్రీ నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా మజర్ మాట్లాడుతూ వక్ఫ్ ఆస్తులపై మోడీ కావాలని కుట్ర చేస్తున్నారని అనేక పార్టీలు వ్యతిరేకిస్తున్న పట్టించుకోకుండా ముస్లింకు భంగం కలిగించేలా బిల్లును ప్రవేశ పెట్టడం దుర్మార్గపు చర్య అని ముసల్మాన్ చట్టం 1923 వక్ఫ్ చట్టం 1995 ను సవరించాలని చూస్తున్న మోడీ 3.0 ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ బిల్లుతో మత కల్లోలాలు సృష్టించబడతాయని దేశం, రాష్ట్రాల్లో అనవసరమైన అల్లర్లు జరుగుతాయని స్వాతంత్ర్య భారత దేశంలో అందరూ సామానులే అని కాబట్టి బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## చిన్నారులకు డిజెఎఫ్ ప్రెస్ క్లబ్ పాత్రికేయుల ఆర్థిక సాయం



**ఎండపల్లి మార్చ్ 31 ప్రజా జ్యోతి :** తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (డిజెఎఫ్) ప్రెస్ క్లబ్ పాత్రికేయులు ఆర్థిక సాయం అందజేశారు. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం మారేడుపల్లి గ్రామానికి చెందిన బిట్టుకు తిరుపతికి ఇద్దరు పిల్లలు. పాప వర్షిని ప్రస్తుతం ఐదో తరగతి , బాబు అశ్విత్ రెండవ తరగతి. మారేడుపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారు. వీరికి ఇటీవలే తల్లి దూరమయింది.

పిల్లలకు తల్లి దూరమైందనే బాధతో తండ్రి అనారోగ్యంతో మృతి చెందాడు. అనాథలుగా మారిన పిల్లలు సహాయం కోసం ఎదురుచూపులు అనే పోస్ట్ సోషల్ మీడియ వేదికగా వీక్షించిన డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్( డిజెఎఫ్) యూనియన్ ఎండపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు స్పందించి డి జె ఎఫ్ సంఘం పాత్రికేయుల తరపున సోమవారం చిన్నారులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఎవరైనా ఆర్థిక సహాయం అందించాలనుకున్న దాతలు శేఖర్ 9849111504 నెంబర్ కి ఫోన్ పే ద్వారా ఆర్థిక సాయం అందించాల్సిందిగా చిన్నారులు వేడుకుంటున్నారు.

**ఎండపల్లి డీజేఎఫ్ ప్రెస్‌క్లబ్ మిత్రులకు అభినందనలు :**

డీజెఎఫ్ జాతీయ అధ్యక్షుడు మానసాని కృష్ణారెడ్డి

చిన్నారులకు ఆర్థిక సాయం అందించి మంచి మనస్సును చాటుకున్న ఎండపల్లి ప్రెస్‌క్లబ్ మిత్రులకు హృదయపూర్వక అభినందనలు. రానున్న రోజుల్లో ఇలాంటి మంచి కార్యక్రమాలు చేసి మన డీజేఎఫ్‌కు మంచి పేరు తీసుకరావాల్సిందిగా అందరికీ మరోసారి అభినందనలు తెలిపారు.

## తుడుం దెబ్బ రాష్ట్ర మహాసభల పోస్టర్లను ఆవిష్కరించిన తుడుం దెబ్బ రాష్ట్ర కన్వీనర్ మరియు కో కన్వీనర్లు



- ఏప్రిల్ 12 13 14 తేదీలలో కొమురం భీం పోరుగడ్డ జోడేఘాట్‌లో రాష్ట్ర మహ సభల నిర్వహణ
- అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు

**కుంరంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మార్చ్ 31(ప్రజాజోతి :** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో తుడుం దెబ్బ రాష్ట్ర కన్వీనర్ బుర్స పోచయ్య, మరియు రాష్ట్ర కో కన్వీనర్లు కోట్నాక విజయ్ కుమార్, గోడం గణేష్ , తుడుం దెబ్బ రాష్ట్ర మహాసభల గోడపత్రులను ఆవిష్కరించి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.... కుమ్రం భీం పోరాట గడ్డ అయినా కేరామేరి మండలం జోడేఘాట్ లో రాష్ట్ర మహాసభలను ఏప్రిల్ 12 13 14 తేదీలలో మూడు రోజులపాటు సుదీర్ఘ సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ఈ రాష్ట్ర మహాసభలలో ఆదివాసి హక్కులను చట్టాలను రక్షించడానికి నిర్వీర్యం అవుతున్న హక్కులను తిరిగి కాపాడుకోవడానికి భవిష్యత్తు కార్యాచరణ ఉద్యమ కార్యచరణ సిద్ధం చేసుకుని రాష్ట్ర మహాసభల అనంతరం ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆధ్వర్యంలో ఉద్యమానికి పూర్వవైభవం తీసుకొచ్చి హక్కులను సాధించేవరకు నిరంతరం పోరాడుతామని అన్నారు . ఈ మహాసభలకు ప్రముఖులను కూడా ఆహ్వానిస్తున్నట్లు వారి వారి యొక్క సలహా సూచనలను కూడా తీసుకొనున్నట్లు అదేవిధంగా గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ కమిటీలను బలోపేతం చేయనున్నామని అన్నారు ఈ మహాసభలకు ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు నాయకులు అందరు కూడా రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు అజయ్ కుమార్, తుడుం దెబ్బ అదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెట్టి మనోజ్, ఆదివాసి విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సలాం వరుణ్ మరియు తదితరులు పాల్గొన్నారు

## తుడుం దెబ్బ రాష్ట్ర మహాసభల పోస్టర్లను ఆవిష్కరించిన తుడుం దెబ్బ రాష్ట్ర కన్వీనర్ మరియు కో కన్వీనర్లు

- పల్లెపై పగ పట్టే నా ప్రభుత్వాలు?
- నేటికి కూడా ఖిరిడి గ్రామపంచాయతీకి బీటీ రోడ్డు లేకపాయే








**కొమరం భీం జిల్లా ప్రతినిధి మార్చ్ 31 ప్రజా జ్యోతి :** ప్రజల కోసం ప్రభుత్వాలు ఏర్పడుతున్నప్పటికీ పల్లెటూరి ప్రజలను యాది మరిచే న ప్రభుత్వాలు అనడానికి నిదర్శనం కొమరం భీం జిల్లా కేంద్రంలోని వాంకిడి మండలం కిరిడీ గ్రామపంచాయతీకి నేటికీ కూడా బీటీ రోడ్డు లేకపోవడం పల్లె వాసులను పట్టించుకోని ప్రభుత్వాలు అనడంలో సందేహం లేదంటున్న స్థానికులు ప్రభుత్వాలు మారిన ప్రజల సమస్యలు సమస్యలుగానే మిగిలిన పట్టించుకోని పాలకులు ఎందుకింత నిర్లక్ష్యం ? ఇంకెప్పుడు ఖిరిడి గ్రామ పంచాయతీకి బీటీ రోడ్డు మంజూరు అయ్యేది ఎన్నడు బీటీ రోడ్డు ఏసేది ఎన్నడు పల్లెటూరి ప్రజల రోడ్డు సమస్య తీరేది ఎన్నడు మనకు స్వతంత్రం వచ్చి 70 సంవత్సరాలు పైగా పూర్తయినా కానీ ఈ పల్లె పరిస్థితి మారే దే న్నడు ఇక్కడ నివసిస్తున్న ప్రజలు తమకు బీటీ రోడ్డు కావాలని పలుమార్లు పలు రకాలుగా ప్రభుత్వాలకు నిరసన రూపంలో తెలియపరిచిన ప్రజలు పాదయాత్రగా వెళ్లి సాక్షాత్తు జిల్లా కలెక్టర్ కు తమ సమస్యను తెలిపిన సమస్యను పరిష్కరించలేని ప్రభుత్వాల పట్ల ప్రభుత్వ అధికారుల పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్న ప్రజలు ఇప్పటికైనా నూతన ప్రభుత్వం ఖిరిడి గ్రామ పంచాయితీకి ఇటు మండల కేంద్రానికి జిల్లా కేంద్రానికి గల కిలోమీటర్ బీటీ రోడ్డు వేసి ప్రజల సమస్యలు తీర్చాలని కోరిన ప్రజలు.

## సాంప్రదాయ ఆచారాలకు ప్రతీకగా బంబారా గ్రామం









**వాంకిడి, మార్చ్ 31 ప్రజా జ్యోతి :** గత నాలుగు శతాబ్దాల నుండి ప్రతి ఉగాదికి, క్రితం రోజు, మరుసటి రోజు ఉగాదినాడు అంగా రంగ వైభవంగా గ్రామస్తులందరికీ అన్ని నవధాన్యాలతో గుడాలు చేసి అంద రిని భోజనానికి ఆహ్వానిస్తాం. ఈ సంప్రదా యం తాత ముత్తాతల నుండి వస్తున్నటు వంటి ఆచారం. కొట్నాకే వెంకట్రవ్.. గ్రామ పటేల్..బాంబర.. విశ్వ వసు నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకొని గత నాలుగు శతాబ్దాల నుండి, పెద్దలు ఆచరించిన సంప్రదాలకు అనుగుణంగా, ప్రతి సంవత్సరం గ్రామ పటేల్ కొట్నాకే వెంకట్రావు మరియు కొట్నాకే అమృత రావు, వారి సమక్షంలో ఉగాదికి ముందు రోజు కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ గ్రామస్తులందరికీ నవధాన్యాలతో కూడిన గుడాలను తినిపి స్తారు, మరుసటి రోజు ఉగాది పండుగ రోజు నూతన సంవత్సరాన్ని స్వాగతం పలుకుతూ వివిధ రకాల కూర గాయలతో కూడిన గుడాలను గ్రామస్తులందరికీ, సామూహి కంగా వడ్డిస్తారు, దానికి ముందు గ్రామదేవ తలకు నైవేద్యం చూపించి, తదనంతరం బసవరాజులకు ముందుగా నైవేద్యం చూపించి, సామూహికంగా గ్రామస్తులందరూ పటేల్ నివాసంలో భుజిస్తారు, ఉగాది పండుగ సందర్భంగా, మా గ్రామంలో ప్రతి ఒక్కరు కూడా సుఖశాంతులతో, ఆయురారోగ్య లతో ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఉద్దేశంతో, హిందూ సంప్రదాయం ప్రకారం గత నాలుగు శతాబ్దాల నుండి ఈ ఆచారాన్ని పాటిస్తున్నామని, ఆయన తెలిపారు.

## కార్యకర్తలే నాయకులకు వెన్నుముక-ఉద్యమ నేత గూడ ఐలయ్య గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ



**కుత్బుల్లాపూర్ మార్చ్ 31(ప్రజా జ్యోతి) :** కార్యకర్తలే నాయకులకు వెన్నుముక ఉద్యమ నేత గూడ ఐలయ్య గౌడ్ జన్మదిన వేడుకలు మాజీ కౌన్సిలర్ కార్యాలయంలో కార్యకర్తల మధ్యన ఐఎన్‌టియుసి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాతీయ ఓబీసీ అధ్యక్షులు ఉద్యమ నేత సాజిక కార్యకర్త గూడ ఐలయ్య గౌడ్ జన్మ దిన వేడుకలు కుటుంబ సభ్యులు మరియు కార్యకర్తల మధ్యన నిర్వ హించారు ఈ సందర్భంగా ఐఎన్టీయూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ మాట్లా డుతూ నాయకుడుగా ఎదగాలంటే కార్యకర్తలు అండదండ ఉండా లని అన్నారు నాయకునికి కార్యకర్తలు వెన్నెముక లాంటి వారిని వారిని మరిచిన నాయకులు సమాజంలో రాణించబడరని అన్నారు ఈ జీవితం ప్రజల కోసం అంకితము నిరంతరం ఉద్య మిస్తామని అన్నారు స్వతంత్ర ఫలాలు ప్రతి పేదవాడికి అందాలని దానికోసం ఉద్యమిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ జాతీయ మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ జహంగీర్ దళిత సేన జాతీయ అధ్యక్షులు అమర్ బాబు రాష్ట్రీయ దళితసేన జాతీయ అధ్యక్షులు అభి జే జేమ్స్ ప్రధాన కార్యదర్శి బాలరాజు ఓబిసి జాతీయ ఉప అధ్యక్షులు ఏం జనార్దన్ ఓబీసీ జిల్లా అధ్యక్షులు కే మహేష్ యాదగిరి యువజన నాయకులు రేవంత్ రెడ్డి యువసేన సాయి ప్రవీణ్ గౌడ్ రోహిత్ గౌడ్ డివిజన్ యువజన కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ మనోజ్ కార్తీక్ గౌడ్ గణేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో సమానత్వమే ముఖ్యం

**కాగజ్ నగర్ రూరల్: మార్చి31 (ప్రజాజ్యోతి) :** కోమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ నందు సమాచార హక్కు రక్షణ చట్టం 2005 ఆసిఫాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సౌత్ ఇండియా బెస్ట్ ఆర్టిఐ ఆక్టివిస్ట్ %ఇ% ఎం.సి.ఆర్. హెచ్.ఆర్.డి ట్రైనర్ మహమ్మద్ అష్రాఫ్ ని, వారి కార్యాలయంలో కలిసి రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. బిన్నత్వంలో ఏకత్వం మాదిరిగా దేశ ప్రజలందరూ కుల మతాలకు అతీతంగా, ఎలాంటి తారత మ్యాలు లేకుండా ప్రతి ఒక్కరు సమానత్వంతో, సంతోషంగా జీవించాలని కోరారు. ఎలాంటి విభేదాలకు తావివ్వకుండా సమానత్వంతో ప్రతి ఒక్కరు కలిసికట్టుగా జీవించడం ముఖ్యమన్నారు. అందరం భారతీయులమేనని, ప్రతి ఒక్కరు దేశ అభివృద్ధికి కృషి చేసే విధంగా రాజ్యాంగంపై, చట్టాలపై అవగాహన కల్పించుకుంటు, అన్ని రంగాలలో రాణిస్తూ ఉన్నత స్థాయికి ఎదిగి పౌరులు అందరూ చేయాలని ఆర్టిఐ కార్యకర్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ



రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండగుర్ల కమలాకర్, సౌత్ ఇండియా బెస్ట్ ఆర్.టి.ఐ యాక్టివిస్టు అష్రఫ్, సమాచార హక్కు రక్షణ చట్టం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగరి ప్రవీణ్, జిల్లా ముఖ్య సలహాదారులు ఆర్ కృష్ణ, సిర్పూర్ డివిజన్ అధ్యక్షులు నాగేష్, కాగజ్నగర్ మండల కార్యదర్శి దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## అనాద చిన్నారులకు పది వేల ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే



**కడెం, మార్చి 31 (ప్రజా జ్యోతి) :** మండలంలోని గంగన్నపేట గ్రా మానికి చెందిన కోవ కౌసల్య గత నెల రోజుల క్రితం అనారో గ్యంతో బాధపడుతూ తుది శ్వాస విడిచింది. ఆమెకు ఒక కుమారుడు,కుమార్తె ఉన్నారు. మానవతా దృక్పథంతో స్పం దించి వెడ్మ ఫౌండేషన్ వ్యవ స్థాపకులు, ఖానాపూర్ నియో జ కవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్,ఆ చిన్నారులకు తనవంతుగా 10 వేల రూపా యల ఆర్థిక సహాయాన్ని అం దించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వెడ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ మా ట్లాడుతూఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే వెడ్మ ఫౌం డేషన్ ప్రధాన ఉద్దేశం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొ న్నారు.

## బుద్ధగయలోని మహాబోధి మహా విహార్‌ను బౌద్ధులకు అప్పగించాలి



**వాంకిడి, మార్చ్ 31 ప్రజాజోతి :** కుంరంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రం లోని జేత్వాన్ బుద్ధ విహార్, బీహార్ రాష్ట్రంలోని బుద్ధగయ నగరం లోని మహా బోధి మహా విహార్ ను బౌద్ధులకు అప్పగించాలని కోరుతూ ఏప్రిల్ 5వ తేదీన చలో బౌద్ధగయ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని బుద్ధ గయ వెళ్ళలేని వారు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ యందు ఇందిరాపార్క్ నుండి ట్యాంక్ బండ్ వద్ద గల బోధి సత్వ పరమ పూజ్య డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు మహా శాంతి యుత ర్యాలీ యందు పెద్దయెత్తున పాల్గొనాలని అలాగే ఈ నెల 3 వ తేదీన వాంకిడి మండల కేంద్రంలో శాంతి యుత ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కావున సమస్త బౌద్ధ బాంధవులు బాబా సాహెబ్ అంబేద్కర్ అనుయాయులు పెద్ద ఎత్తున ఇట్టి శాంతియుత కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని అలాగే ఈ నెల 5 వ తేదీన సామ్రాట్ అశోక్ జయంతిని, 11వ తేదీన మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని, 14న బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని ప్రతి గ్రామంలో ఘనంగా జరుపాలని సమతా సైనిక దళ్ జిల్లా ఇన్చార్జి దుర్గం సందీప్, పిలుపునిచ్చారు. ఇట్టిసమావేశంలో సమతా సైనిక సభ్యులు వాంకిడి బౌద్ధ సమాజ అధ్యక్షులు, మహాత్మా రాజేంద్రప్రసాద్ సమాజ అధ్యక్షులు ఖోబ్రాగడే విలాస్, అంబేద్కర్ యువజన సంఘం కార్యదర్శి రాంటెంకె ప్రతాప్,కోశాధికారి విజయ్ ఉప్రే, రమేష్,జాడే సమతా సైనిక దళ్ సభ్యులు కోయల మహేష్, సెల్వట్కర్ రాకేష్, ప్రకాష్,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వర్గ విస్తరణలో మాల సామాజిక వర్గానికి చోటు కల్పించాలి



**కుంరంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మార్చ్ 31(ప్రజాజోతి :** కుంరంభీమ్ ఆసిఫా బాద్ జిల్లా తెలంగాణ రాష్ట్రంలో జనాభా పరంగా రెండవ అతి పెద్ద సామాజిక వర్గం అయినటువంటి మాల సామాజిక వర్గంలో మరొకరికి మంత్రి వర్గంలో చోటు కల్పించా ల్సిందేనని కొమురంభీం – ఆసిఫాబాద్ జిల్లా ఆల్ ఇండియా కాన్ఫెడరేషన్ ఆఫ్ ఎస్సీ, ఎస్టి, ఓబీసీ %ఇ% మైనారిటీస్ ఆర్గనైజేషన్ కన్వీనర్ మానిక్.డోంగ్రే కోరారు. మాదిగ సామాజిక వర్గం లో నుంచి ఇదివరకే ఒక మంత్రి, శాసన సభ స్పీకర్‌గా, ప్రభుత్వ విప్‌గా దీంతో పాటు మాదిగ సామాజిక వర్గం నుంచి ఒకరు ఏఐసిసి కేంద్ర కమిటీ సభ్యునిగా మరియు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా మొత్తం అయిదు గురు కీలక పదవుల్లో ఉన్నారు. కానీ మాల సామాజిక వర్గంలో నుంచి కేవలం ఒకరు మాత్రమే ప్రస్తుతం మంత్రి వర్గంలో ఉన్నారు. కావున త్వరలో చేబట్టబోయే మంత్రి వర్గ విస్తరణలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు ప్రాధాన్యతలో భాగంగా చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి గారికి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ పెద్దలను ఓ ప్రకటన లో కోరారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు





**బోథ్, మార్చి 31 (ప్రజా జ్యోతి) :** బోథ్ మండలంలోని దన్నూరు బి గ్రామంలో ముస్లింలు సోమవారం రంజాన్ పండుగ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ క్రమంలోనే చిన్న పెద్ద తేడా లేకుండా నూతన దుస్తులను ధరించి గ్రామంలోని మసీదులో ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు అలింగనాలు చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముఖ్యంగా నెలరోజుల పాటు భక్తిశ్రద్ధలతో నియమనిష్టలతో కఠిన ఉపవాసాలు పాటించి ప్రార్థనలతో ముగించారు. ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ కుల మతాలకతీతంగా సోదర భావంతో పండుగలను ప్రతి ఒక్కరు జరుపుకోవాలని పేర్కొన్నారు. అలాగే మత సమైక్యతకు ప్రతీక రంజాన్ పండుగని చెప్పారు. ముఖ్యంగా సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలతో సుభిక్షంగా సుఖ సంతోషాలతో ప్రజలు వర్ధిల్లాలని కోరుకున్నారు. తదానంతరం గ్రామంలోని కుల మతాలకతీతంగా సోదరా భావంతో అలింగనాలు చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అంతేకాకుండా పండుగ ప్రత్యేక తీపి వంటకాలను ఇతరులతో కలిసి పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే పాషా, షేక్ బాబు, పెద్దమోయినుద్దీన్, మౌలానాలు, షేక్ అలీ, షేక్ జానీ, తదితరులు పాల్గొన్నారు.

## కొట్నాక్ కమల బాయి... ఆదివాసి మహిళా సంఘం అధ్యక్షురాలు



**వాంకిడి, మార్చ్ 31(ప్రజాజోతి :** వాంకిడి మండలంలోని బంబర గ్రామం. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని , ప్రతి సంవత్సరం గ్రామ పటేల్ నివాసంలో తరతరాల నుంచి వచ్చిన సాంస్కృతి సంప్రదాయాలకు అనుగు ణంగా పురుషులతో సమానంగా, మహిళలగూడ పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తాం, ప్రతి సంవత్సరం ఉగాదినాడు నిర్వహించే కార్యక్రమంలో రుచికరమైన పిండివంటలు, మహిళలు చేసి గ్రామస్తులు తినిపిస్తాం, ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న గ్రామ పటేల్‌కు మా కృతజ్ఞతలు..

# సోదర భావంతో కలిసిమెలిసి ముందుకు సాగాలి

– ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి, మార్చ్ 31 (ప్రజా జ్యోతి):** ఇస్లాం మతానికి మూల స్తంభాలైన ఈమాన్ నమాజ్ రోజా జకాత్ హజ్ సూత్రాలను పాటిస్తూ ముస్లింలు సోదర భావంతో ముందుకు సాగుతూ పండగలను జరుపుకోవడం హర్షనీయమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని పలు ఈద్గాల వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి ,ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సూత్రాలను పాటించడం ముస్లింలు గొప్ప అవకాశం గా భావిస్తారని అన్నారు. ప్రతి మతంలో ఆచార వ్యవహారాలను తెలిపే విధంగా మూల గ్రంధాలు ఉంటాయని వాటిని పాటిస్తూ శాంతి స్నేహం సహాయం అందించడమే లక్ష్యంగా ఈ ప్రాంతంలో హిందువులు ముస్లింలు క్రిస్టియన్లు పనిచేస్తున్నారని వారందరి సమస్యలను పరిష్కరించడమే తమ లక్ష్యం అన్నారు. ఖురాన్ లో పొందుపరిచిన నియమాల ప్రకారం రంజాన్ మాసమంత సూర్యోదయం నుండి సూర్యాస్తమం వరకు కఠిన ఉపవాసం ఉంటూ రంజాన్ రోజు దీక్షలను విరమిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేయడం గొప్ప వరమన్నారు ప్రతి ఒక్కరూ బలహీనతలు వ్యసనాలను జయించి మత గురువుల ప్రబోధాలను ఆచరిస్తూ ముందుకు సాగడం అలవర్చుకోవాలన్నారు అనంతరం ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అన్ని మతాలలో ఉండే సేవ దానధర్మాల గుణం అలవర్చుకొని ముందుకు సాగాలని ప్రభుత్వం కూడా సేవా కార్యక్రమాలకు మద్దతుగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డ్ మెంబర్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, సంజీవ్ కుమార్ యాదవ్, మల్లెపల్లి జగన్, పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, మత పెద్దలతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వావసు నామ ఉగాది వేడుకలు

– ఆలయాల్లో ప్రత్యేక పూజలు.. – పంచాంగ శ్రవణాలు..– పాల్గొన్న భక్తులు..



**నర్వ మార్చి 31 ప్రజా జ్యోతి :–** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పాతర్ చేడు,రాజు పల్లి,రాయికోడు, సిపూర్, కల్వాల్, యాంకి, పెద్ద కడుమూర్, నాగిరెడ్డిపల్లి, లంకాల,రాంపూర్, ఉందే కోడ్ తదితర గ్రామాల్లో ఉగాది పండగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజలు ఆయురారోగ్యాలతో ఉంటారని వేద పండితులు పంచాం గం పఠించి,రాశుల ఫలితాలు వివరించారు .మండలం తోపాటు రాంపూర్,పెద్ద కడుమూరు, లంకాల, ఉందే కోడు తదితర దేవాలయాల్లో పంచాంగ శ్రవణాన్ని పఠించారు. ఈ సందర్భంగా ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. దేవాలయాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులు ప్రత్యేక పూజలు అర్చనలు, అభిషేకాలు, సహస్రనా మార్చన, హెూమాల వంటి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు,మహిళలు పాల్గొన్నారు.

# పేకాట రాయుళ్ల అరెస్ట్





**నర్వ మార్చి 31 ప్రజా జ్యోతి :** నర్వ గ్రామ శివారులోని బోయపాటి నర్సిములు పొలం దగ్గర పేకాట ఆడుతున్న 6 మందిని నర్వ పోలీసులు అరెస్టు చేశారు. నమ్మదగిన సమాచారం మేరకు పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం రావడంతో స్థానిక కుర్మయ్య సిబ్బందితో కలిసి సోమవారం మధ్యాహ్నం దాడులు నిర్వహించారు. దాడిలో పేకాట ఆడుతున్న 6మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.1080 నగదు,4 బైకులు,4 సెల్ ఫోన్ లు పేకాట ముక్కల ను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు నిందితులైన జయప్రకాశరెడ్డి, చంద్రయ్య, ఖాజాన్ గౌడ్, నర్సిములు, బోయ లక్ష్మయ్య, రాజారెడ్డిల పై కేసు నమోదు చేసి స్వాదిన పర్చుకున్న బైకు లను సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నర్వ ఎస్సై కుర్మయ్య హెచ్చరించారు.

# ఢిల్లీకి భారీగా తరలి వెళ్లిన గౌడులు

– జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రంగోల్ల మురళి గౌడ్

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 31.** దేశవ్యాప్తంగా ఉన్న గౌడులను ఒక తాటిపైకి తెచ్చి వారందరి నోట పాపన్న మహారాజ్ చరిత్రను ప్రచారం చేయించే బృహత్తరమైన బాధ్యత మనందరిదని తెలియజేయడం కోసమే ఈ పాపన్న మహారాజ్ ఆత్మ బలిదాన దినోత్సవం కార్యక్రమామని జై గౌడ ఉద్యమం జిల్లా అధ్యక్షుడు రంగోల్ల మురళి గౌడ్ అన్నారు. ఢిల్లీలో ఏప్రిల్ రెండవ తేదీన కాన్స్టిట్యూషన్ క్లబ్ లో జరిగే కార్యక్రమానికి కామారెడ్డి జిల్లా నుండి భారీగా గౌడ సోదరులు తరలి వెళ్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.



## ముస్లీం సోదరులందరికీ

# ఈద్ ముబారక్: పోచారం ఆగ్రో చైర్మన్





**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి 31.** ముస్లిం సోదరులందరికీ ఈద్ ముభారక్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి ,రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు రంజాన్ పండగ సందర్భంగా బాన్సువాడ పట్టణ ఈద్గా వద్ద జరిగిన ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని పండగ శుభాకాంక్షలు తెలిపిన పోచారం ఈ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు,ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు

– శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు







**నర్వ మార్చి 31 ప్రజా జ్యోతి** నారాయణపేట జిల్లా నర్వ మండల వ్యాప్తంగా రంజాన్ పండుగ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. నర్వ మండల కేంద్రంలోని పెద్ద మసీదుతో పాటు మండల పరిధిలోని రాయికోడు,లంకాల,కాల్వల,పెద్ద కడుమూర్, రాంపూర్ గ్రామాల్లోని జామియా మసీదులు,దర్గాల్లో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దీంతో అధ్యాత్మిక వాతావరణం వెల్లవిరిసింది. ముస్లిం సోదరులు ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నర్వ మండల కేంద్రంలో ఉన్న ఈద్గా తో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో నీ ఈద్గాలలో ప్రజా ప్రతినిధులు సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి నియోజకవర్గ ముస్లిం సోదరులకు రంజాన్‌పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఉపవాస దీక్షలతో క్రమశిక్షణ,దైవ చింతన స్ఫూర్తితో రంజాన్ జరుపుకోవాలని ఆకాంక్షిస్తారు. అల్లా దీవెనలతో తెలంగాణ సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే శ్రీహరి అన్నారు.

# ప్రవక్త చూపిన మార్గమే దైవ మార్గం

– రంజాన్ మాసం లాగే ఏడాది మొత్తం నిష్ఠగా ఉండాలి – ఆలిమ్ హాఫిజ్ షాకీర్ సిద్దిఖి









**నాగర్ కర్నూల్, మార్చ్ 31 ప్రజా జ్యోతి** ప్రవక్త చూపిన మార్గమే దైవ మార్గమని,రంజాన్ మాసం లాగే ఏడాది మొత్తం నిష్టగా ఉండాలని జామెనిజామియా ఆలిమ్ ఆఫీస్ షాకిర్ సిద్ధిఖి పిలుపునిచ్చారు. ఈద్–ఉల్–ఫితర్ సందర్భంగా సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డులోగల ఈద్గాలో ఆయన ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త ఆధారంగా దేవుడు ముస్లింలకు పవిత్ర రంజాన్ మాసాన్ని అందించాలని,రంజాన్ మాసంలో ముస్లింలు నిష్టతో రోజా ఉండడమే కాకుండా తమ ఆస్తిలో ఉన్న దాని విలువ ఆధారంగా జకాత్ ద్వారా పేదలకు దానం చేయడం వంటి పనులను నిష్టతో చేయాలన్నారు, అబద్దాలకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ మస్జిద్లలో ప్రత్యేక నమాజులను చదువుతూ నిష్టగా ఉండడం జరిగిందని,రాబోయే కాలంలో కూడా ప్రవర్త చూపిన మార్గంలో నడుస్తూ,అల్లాకు దగ్గర కావాలని,చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ వడ్డీ వ్యాపారాలు, మద్యం వ్యాపారాల వంటికి దూరంగా ఉండాలని సూచించారు. ఇస్లాం మతం ఎంతో పవిత్రమైందని సమాజం ఇస్లాం మతాన్ని ఆదరిస్తుందని ఇస్లాం మతం పవిత్రతను కాపాడుతూ మన వ్యవహారం ఉండాలన్నారు. మహమ్మద్ ప్రవక్త ద్వారా మనకు అందించిన నమాజ్,రోజా,జకాత్ లను నిష్టగా అమలు చేస్తూ దైవ ప్రాప్తి పొందాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆఫీస్ మహబూబ్ అలీ ప్రసంగిస్తు నిష్టగా ఉంటూ ఇస్లాం ధర్మాన్ని ముందుకు తీసుకువెళ్లాలని ఇస్లాం మతం ఎంతో పవిత్రమైందని దేవుడు మనిషిని భూమి పైకి పంపడం ద్వారా ఆయన మా చూపిన మార్గాలను దైవాంశ సంభూతుడైన మహమ్మద్ ప్రవక్త చూపిన మార్గంలో నడవాలన్నారు.

## పదవీ విరమణ అనంతరం

# కుటుంబ సభ్యులతో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ గడపాలి

– జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 31.** పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతూ, ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ మిగిలిన జీవితాన్ని గడపాలనీ జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర అన్నారు. సుదీర్ఘకాలం పోలీసు వ్యవస్థకు సేవలందించి పదవీ విరమణ పొందుతున్న పి. భూమయ్య ఎస్సై ని కుటుంబ సమేతంగా జిల్లా పోలీసు కార్యాలయానికి ఆహ్వానించి పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించరు. మొదటగా కుటుంబ సభ్యుల సమక్షంలో భూమయ్య దంపతులకు జిల్లా ఎస్పీ పూలమాల వేసి శాలువా తో సత్కరించి బహుమతి ప్రధానం చేసి అభినందించారు. ఎలాంటి రిమార్కులు లేకుండా సర్వీసును పూర్తి చేసి పదవీ విరమణ పొందడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు వ్యవస్థకు చేసిన సేవలు మరువలేనివని, కామారెడ్డి జిల్లా ప్రశాంత వాతావరణంలో ఉండడానికి ఒకప్పటి సంఘవిద్రవశక్తులతో పోరాటంలో తనవంతు పాత్ర పోషించినందుకు అభినందనలు తెలియజేశారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ సంతోషంగా జీవించాలని తెలియజేశారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 1989వ సంవత్సరంలో భూమయ్య పోలీసు కానిస్టేబుల్ గా జిల్లా పోలీసు వ్యవస్థలోకి అడుగుపెట్టి దాదాపు 36 సంవత్సరాల పాటు పోలీసు వ్యవస్థకు సేవలు అందించి సోమవారం పదవి విరమణ పొందడం జరుగుతుందన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో తన వంతు పాత్రను పోషించడం జరిగిందన్నారు. ముఖ్యంగా తన సర్వీసు మొత్తాన్ని ఎలాంటి రిమార్కులు లేకుండా పూర్తి చేసినందుకుగాను ప్రభుత్వం గుర్తించి రివార్డ్ లతో గౌరవించిందన్నారు. ఎస్సై . భూమయ్య గారిని చివరగా జిల్లా ఎస్పీ సిబ్బంది కరతాల ధ్వనులతో అభినందనలు తెలియజేసి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో యస్బి ఇన్స్పెక్టర్ తిరుపతయ్య, రిజర్వ్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్, భూమయ్య కుటుంబ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా కార్యవర్గ సమావేశము



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 31.** జాతీయ మానవ హక్కుల కమిటీ కామారెడ్డి జిల్లా చైర్మన్ మహిపాల్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ మండలాల చైర్మన్ లను, జనరల్ సెక్రటరీలను నియమిస్తూ వారికి నియామక పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. అనంతరం ఎన్ హెచ్ ఆర్ సి సమావేశంలో ఎన్ హెచ్ ఆర్ సి విధి విధానాలు తెలుపుతూ ప్రజా సమస్యలపై అధికారుల వద్దకు చేరే విధంగా చూడాలని దొడ్డి దారిలో పనిచేస్తున్న అధికారులను ప్రశ్నించే విదంగా ఎన్ హెచ్ ఆర్ సి సభ్యులు పనిచేయాలని ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా పనిచేయాలని ఎన్ హెచ్ ఆర్ సి సభ్యులకు సూచించారు. ఎన్ హెచ్ ఆర్ సి ని ప్రజల ముందుకు తీసుకు వెళ్లే విధంగా కృషి చేయాలని కోరారు. ప్రజలకు ఉపయోగమైన పనులు చేయని మండల చైర్మన్ లను తీసి వేస్తూ వారి స్థానంలో నూతన చైర్మన్ లను నియమిస్తూ వారి స్థానంలో కొత్తవారిని నియమిస్తూ వారికి నియక నియామక పత్రాలు అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సందీప్, జనరల్ సెక్రెటరీ విజయభాస్కరరావు, నర్సింలు జాయింట్ సెక్రెటరీ రాజిరెడ్డి,కన్వీనర్ రవీందర్ రెడ్డి,మహిళా కన్వీనర్ తేజశ్రీ, మీడియా కన్వీనర్ నారాయణ, మండల చైర్మన్ సభ్యులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన ప్రభుత్వ సలహాదారు

– పేద ప్రజలకు అండ కాంగ్రెస్ పార్టీ
– ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 31.** ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ కామారెడ్డి నియోజకవర్గానికి చెందిన మధుసూదన్ రెడ్డి కి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) 2 లక్షల రూపాయలు చెక్కులు లబ్దిదారునికి కామారెడ్డి లోని ఆయన నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి నియోజకవర్గంలోనీ బిక్నూర్ మండలం రామేశ్వరం పల్లి గ్రామానికి చెందిన మధుసూదన్ రెడ్డి కి ఆరోగ్యం బాగాలేక ఆసుపత్రిలో ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేయించడం జరిగింది. అన్నారు. అనారోగ్యంతో అప్పుల పాలైన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతో కొంత ఉపశమనం కలిగిస్తాయి అన్నారు. పేదలకు కాంగ్రెస్ పార్టీ సహాయంగా, అండగా నియోజకవర్గ ప్రజల మంచినీ మాత్రమే కోరుకుంటామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు అర్హులకు త్వరలోనే అందిస్తామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల కంటే ఎక్కువగానే సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం అన్నారు. రుణమాఫీ చేసి చూపించాం, రైతు భరోసా అందిస్తున్నాం, మహిళలకు ఉచిత బస్సు, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకానికి నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా నిరుద్యోగ యువతీ యువకులను కోరుతున్నాం అన్నారు. అనారోగ్యంతో అప్పుల పాలైన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతో కొంత ఉపశమనం కలిగిస్తాయి అన్నారు. పేదలకు కాంగ్రెస్ పార్టీ సహాయంగా, అండగా నియోజకవర్గ ప్రజల మంచినీ మాత్రమే కోరుకుంటామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు అర్హులకు త్వరలోనే అందిస్తామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల కంటే ఎక్కువగానే సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం అన్నారు. రుణమాఫీ చేసి చూపించాం, రైతు భరోసా అందిస్తున్నాం, మహిళలకు ఉచిత బస్సు, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకానికి నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా నిరుద్యోగ యువతీ యువకులను కోరుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎడ్ల రాజీ రెడ్డి, మధ్య చంద్రకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఉజ్జిని యుగేందర్ రావు

మండల వ్యాప్తంగా ఘనంగా రంజాన్ వేడుకలు

చింతపల్లి మార్చి 30( ప్రకజాజ్యోతి):
చింతపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో మైనారిటీ సోదరులు రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.గడియగౌరారం గ్రామంలోని ముస్లిమ్ సోదరులతో కలిసి రంజాన్ వేడుకల్లో ఉజ్జిని యుగేందర్ రావు.అనంతరం వాళ్లతో



కలిసి ఉపవాస దీక్ష విరమణ ప్రార్థనలో పాల్గొనీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాలకు ప్రజలకు సమానత్వంగా నిలిచే ఇస్తారు విందు తను ఏర్పాటు చేయడం చాలా సంతోషకారమన్నారు.ఈ కార్యక్రమంలో ఉజ్జిని నరేందర్ రావు (పోస్టు)వరికుప్పల వెంకట్రాములు,రాజశేఖర్,పాపయ్య,శివ, రమేష్, నరేష్,నవీన్, మస్తాన్, రహీమ్ పాల్గొన్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన డీసీపీ

భువనగిరి, మార్చ్ 31(ప్రజాజ్యోతి):
పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని భువనగిరి పట్టణం లోని ఈద్ గా లో ఈద్ ఉల్ ఫిత్ర్ సందర్భంగా ప్రార్థణలు అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ అహ్మద్ ఉపాధ్యక్షులు ఎండీ









ఇస్తియాక్ అహ్మద్ సోదరులకు ఈద్ ముబారక్ తెలిపిన యాదాద్రి భువనగిరి జిల్లా డీసీపీ,ఆకాంక్ష్ యాదవ్..ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం లో,ముస్లిం సోదరులు కఠోర ఉపవాస దీక్షలు ముగించుకొని, రంజాన్ పండుగ జరుపుకుంటున్న సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు ఈద్ ముబారక్ తెలిపారు.అలాగే ఇంతియాజ్ మాట్లాడుతూ పట్టణం లోని ఈద్ గా వద్ద బందోబస్త్ కల్పించి శాంతి భద్రతలు పర్యవేక్షించిన డీసీపీ కి పోలీస్ సిబ్బంది కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## కోదాడ పబ్లిక్ క్లబ్ లో ఘనంగా ఉగాది వేడుకలు

కోదాడ టౌన్ ,మార్చి 31 ( ప్రజా జ్యోతి):
శ్రీ విశ్వా వసు నామ సంవత్సరంలో ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపి అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి







అన్నారు.ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం కోదాడ పట్టణంలోని స్థానిక పబ్లిక్ క్లబ్ లో అధ్యక్షులు గాయం. పట్టాభిరెడ్డి, సెక్రటరీ బొల్లు. రాంబాబుల ఆధ్వర్యంలో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వేద పండితులు పంచాంగ పాఠనం చేశారు. అనంతరం తెలుగు సంవత్సరాది విశిష్టతను వివరించారు. శ్రీ విశ్వ వాసు నామ సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరుగుతుందన్నారు. అనంతరం ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోఅధ్యక్షులు గాయం, పట్టాభి రెడ్డి, సెక్రటరీ బొల్లు. రాంబాబు, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి. రామారావు, మేకల. వెంకట్రావు, సిహెచ్ శ్రీనివాసరావు, రావెళ్ళ.సీతారామయ్య, రామిరెడ్డి, వేనేపల్లి. సత్యనారాయణ,కారుమంచి. సత్యనారాయణ,తోట. రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి

ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు

తుంగతుర్తి, మార్చి 31,(ప్రజా జ్యోతి):
మత సామరస్యానికి ప్రతీక కగా రంజాన్ నిలుస్తోందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ అల్లాహ్ చూపిన శాంతి, కరుణ, దయ, సేవా మార్గంలో నడుచుకోవాలన్నారు. అల్లా దీవెనలతో అల్లాహ్ గొప్పతనాన్ని, ఖురాన్ పవిత్రత గురించి వివరించారు.ఈద్గా వద్ద ఎస్సై కాంత్ కుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు తుంగతుర్తి కాంగ్రెస్ కుమార్, కలకోట్ల మల్లేష్, మాచర్ల అనిల్, గంగరాజు, కొండ రాజు, ప్రవీణ్ రెడ్డి, పసుల అశోక్, మంగళపల్లి నాగరాజు, ఉప్పుల శ్రీను, టైగర్ వెంకన్న, నరేష్,మజీద్ ఏ నూర్ అధ్యక్షులు ఉస్మాన్ మైనారిటీ





డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు ఉద్ఘాటించారు. సోమవారం రంజాన్ పర్వదినం ముస్లింలు ఘనంగా నిర్వహించుకున్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలోని ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్ ప్రార్థనలు చేశారు.దీంతో ఈద్గా మైదానం కిటకిటలాడింది.ఈ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం మసీద్ ఇమామ్ మౌలాల అబ్దుల్ ఆహాద్ మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ అల్లాహ్ చూపిన శాంతి, కరుణ, దయ, సేవా మార్గంలో నడుచుకోవాలన్నారు. రంజాన్ పర్వదినం విశిష్ఠతను, పార్టీ నాయకులు ఈద్‌బిఉల్ బిఫితర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, పట్టణ అధ్యక్షుడు రాంబాబు,కాంగ్రెస్ నాయకులు పెద్దబోయిన అజయ్ నాయకులు అన్వర్, అమీర్, మీరా సాబ్,భాష,అల్లి సాబ్,ఎండి జాన్, ఎస్కే లాలు, అఫ్జల్,కరీం బాబా, జానీ,సిద్ధిక్, ఉమర్,ఫయాజ్, ఎస్ కే నజీర్, ఎస్.కె ఫరూక్,జానీ, మన్సూర్ సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

## కోదాడలో శ్రీకర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం

పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

కోదాడ టౌన్, మార్చి 31 ( ప్రజా జ్యోతి):
పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్నగర్ రోడ్డులో





వెంకటేశ్వర థియేటర్ వెనకాల నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీకర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను వారు ప్రారంభించి మాట్లాడారు. కోదాడ ప్రాంత ప్రజలు సుదూర నగరాలకు వెళ్లకుండా కార్పొరేట్ వైద్య సేవలు అందుబాటులోకి తేస్తున్న కోదాడ ప్రాంత వైద్యులను అభినందించారు.

ఆపద సమయంలో వ్యాపార దృక్పథంతో కాక సేవా దృక్పథంతో వైద్య సేవలు అందించి ప్రజల ప్రాణాలు కాపాడాలని వైద్యులను సూచించారు. వైద్య వృత్తి ఎంతో పవిత్రమైందని కొనియాడారు. ఈ సందర్భంగా వైద్యశాల యాజమాన్యం డాక్టర్ రాజేందర్, భవాని దంపతులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో



పిసిసి డెలిగేట్ చింతకుంట్ల. లక్ష్మీనారాయణ రెడ్డి, గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు ,డాక్టర్ సుబ్బారావు,రామారావు, అశోక్, ప్రసాద్, రంజిత్, జనార్ధన్, బత్తిని హనుమంతరావు, మామిడి రామారావు, మల్లీశ్వరి, చింతాబాబు, సుశీల రాజు, నెమ్మది ప్రకాష్ బాబు, దేవమణి, మేనేజ్మెంట్ బొబ్బిలి లచ్చిరెడ్డి, మాజీ పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ తుంగతుర్తి నియోజకవర్గం అధ్యక్షుడి గా చెరుకుపల్లి లక్ష్మణ్

తుంగతుర్తి, మార్చి 31,(ప్రజా జ్యోతి):
బహుజన్ సమాజ్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షుడి గా జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన చెరుకుపల్లి లక్ష్మణ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు బుడిగ మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పార్టీ బలోపేతానికి సంబంధించి అనేక విషయాలు మీద సుదీర్ఘంగా చర్చించి పార్టీని ముందుకు తీసుకుపోతావని ఆశిస్తూ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ చేతులమీదుగా నియమక పత్రాన్ని అందజేశారు.లక్ష్మణ్ గతంలో జాజిరెడ్డిగూడెం మండల అధ్యక్షునిగా, తుంగతుర్తి నియోజకవర్గం ఇన్చార్జిగా కూడ అనేక రకమైన పదవులలో కొనసాగారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ...తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ కు రాష్ట్ర కార్యదర్శి దయాకర్ మౌర్య కు,జిల్లా ఇన్చార్జి ఎర్ర రాంబాబు కు ప్రత్యేక జై భీమ్ లు తెలియజేశారు. తుంగతుర్తి నియోజకవర్గంలో పార్టీని బూత్ సెక్టార్ స్థాయి నుండి అన్ని మండల కమిటీలు నియమించి పార్టీని నియోజకవర్గంలో అగ్ర భాగాన నిలుపుతానని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్,బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ప్రజలను





వంచించి అధికారంలోకి వచ్చినవి ప్రజలకు అందుబాటులో ఉండి వాళ్ల సమస్యల పరిష్కారం కోసం పనిచేసేది బహుజన్ సమాజ్ పార్టీ ఒకటే అని తెలిపారు.

# కోదాడలో ఘనంగా రంజాన్ పండుగ

ఈద్గా లో ఈద్–ఉల్–ఫితర్ సామూహిక ప్రార్ధన

సమాజంలో శాంతి సామరస్యాలు, ఐక్యత సోదర భావాలు పెంపొందాలి

ఇమామ్ మౌలనా అబ్దుల్ ఖాదీర్ రషాది

ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన రాజకీయ పక్షాల నాయకులు

కోదాడ టౌన్, మార్చి 31 ( ప్రజా జ్యోతి):
అల్లా ఆశీస్సులతో సమాజంలో శాంతి సామరస్యాలు ఐక్యత సోదర భావాలు పెంపొందాలని కోదాడ పెద్ద మసీదు ఇమామ్ మౌలానా



అబ్దుల్ ఖాదీర్ రషాదీ అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని ఈద్గాలో రంజాన్ పర్వదినం సందర్భంగా సామూహిక ప్రార్ధనలు నిర్వహించి మాట్లాడారు. రంజాన్ మాసం లో ఆచరించిన ఉపవాస దీక్షల స్ఫూర్తితోనే అందరూ తమ జీవితాన్ని పరిపూర్ణంగా గడపాలన్నారు. దివ్య ఖురాన్ ఆవిర్భవించిన మాసం రంజాన్ మాసం అని రంజాన్ మాస దీవెనలు ప్రజలందరికీ కలగాలన్నారు రంజాన్ మాసంలో ఉపవాస దీక్షకులకు మతాలకు కులాలకు అతీతంగా ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రంజాన్ పండుగ అందరి జీవితాల్లో ఆనందాల నింపాలన్నారు. ప్రార్ధనల అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందోత్సవాలు వ్యక్తం చేశారు

కోదాడ పట్టణంలో రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గా వద్ద సామూహిక ప్రార్ధనలో ఉన్న ముస్లిం సోదరులకు కాంగ్రెస్ బీఆర్ఎస్ బిజెపి సిపిఎం తదితర రాజకీయ పక్షాల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి



రామారావు, మహబూబ్ జానీ, ఎర్నేని బాబు,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్, బొలిశెట్టి కృష్ణయ్య, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు నాయకుల ముందస్తు అరెస్టులు

అక్రమ అరెస్టులు అప్రజ స్వామికం

మాల మహానాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు పిట్టల భాగ్యమ్మ

కోదాడ టౌన్ ,మార్చి 31 (ప్రజా జ్యోతి):
అక్రమ అరెస్టులు అప్రజా స్వామికమని మాల మహానాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు పిట్టల భాగ్యమ్మ అన్నారు. ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుజూర్నగర్ కు వస్తున్న సందర్భంగా ముందస్తుగా పోలీసులు మాల మహానాడు



నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా పిట్టల భాగ్యమ్మ మాట్లాడుతూ పోలీసులు ఎటువంటి సమాచారం లేకుండా ముందస్తుగా తమను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.అన్నదమ్ములుగా ఉన్న మాల, మాదిగలను ఎస్సీ వర్గీకరణ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలలకు తీరని అన్యాయం చేశారన్నారు. ప్రభుత్వం వెంటనే వర్గీకరణ పట్ల పునరాలోచన చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా యూత్ అధ్యక్షుడు కందుల శ్రీకాంత్, సత్య, నాగేంద్ర, సూదుల రాములు తదితరులు పాల్గొన్నారు.

## దాతృత్వం చాటుకున్న శారద సేవా నిధి సొసైటీ

తుంగతుర్తి, మార్చి 31, (ప్రజా జ్యోతి):
తుంగతుర్తి మండలం అన్నారం గ్రామానికి చెందిన నిరుపేద వృద్ధురాలు మిట్టగడుపుల రాములమ్మకు శారదా సేవా నిధి సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం 50కేజీల బియ్యం తోపాటు నిత్యవసర వస్తువులను అందజేసి దాతృత్వం



చాటుకున్నారు. ఈ సందర్భంగా సొసైటీ కోశాధికారి రెడ్డబోయిన నాగరాజు మాట్లాడుతూ... శారద సేవా నిధి సొసైటీ ఆధ్వర్యంలో మండలంలో మునుముందు సేవా కార్యక్రమాలు మరెన్నో చేపడుతూ పేదలకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బాలె కమలాకర్, మేద్దుల సుధాకర్, పూర్వ శారదావిద్యమందిర్ స్కూల్ టీచర్ బింగి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అభినవ యూత్ అసోసియేషన్ చిరుసాయం

భూదాన్ పోచంపల్లి, మార్చి 31 (ప్రజాజ్యోతి):
పట్టణ కేంద్రంలోని జెట్ల రాము ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ సందర్భంగా అభినవ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం, నిత్యఅవసర వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు జోగు రవీందర్ కార్యదర్శి వేముల నరేష్ కోశాధికారి వల్లాల బాలరాజు సహాయ



కోశాధికారి కొయ్యడ లింగస్వామి క్రీడాల కార్యదర్శి గుజ్జ పద్మరుషి సభ్యులు గంజి నర్సింహ జోగు లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ వాగు పనులు త్వరగా పూర్తి చేయండి

– స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు – మండల బీఆర్ఎస్ నాయకులు



**రామారెడ్డి మార్చ్ 31(ప్రజా జ్యోతి)** రామారెడ్డి గంగమ్మ బ్రిడ్జి నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయించి బ్రిడ్జిని అందుబాటులోకి తేవాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. కామారెడ్డి జిల్లా కేంద్రానికి వెళ్లేందుకు రామారెడ్డి గంగమ్మ వాగు నిర్మాణ పనులను గత ప్రభుత్వము మంజూరు చేయడం జరిగినది. ఈ యొక్క పనులు నత్తనడకన సాగుతున్నాయి దీనిపై శ్రద్ధ చూపి వారు ఎవరు? పర్యవేక్షణ కరువై కాలయాపన చేస్తున్న నాయకులు త్వరగా స్పందించి. నూతనంగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వము, గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కేటాయించిన పనులకు నిధులు కేటాయించకపోగా కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించలేకపోవడం వలన పనులు అర్ధాంతరంగా నిలిచిపోవడం జరిగినది. కామారెడ్డి జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే ఈ మార్గము గుండా పలు గ్రామాల ప్రజలు, వాహనదారులు, రైతులు వెళ్లేందుకు ఇబ్బందులకు గురి కావడం జరుగుతుంది. గతం వర్షాకాలం సీజన్ లో వావ్ యొక్క వరద వృద్ధికి తాత్కాలిక రోడ్డు నిర్మించి కొంత ఉపశమనం కలిగించినప్పటికీ వడ్ల లారీలు, భారీ వాహనాలకు రాకపోకలు లేకపోగా కొన్ని బోర్డుతాబడ్డ సంఘటనను కూడా తలెత్తాయి అదేవిధంగా రాబోయే వర్షాకాల సీజన్లలో చాలా ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతున్నందున దయచేసి వెంటనే నిధులను కేటాయించి బ్రిడ్జి నిర్మాణ పనులను చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తేవాలని లేని ఎడల రాబోయే రోజులలో పెద్ద మొత్తంలో రోడ్డు నిర్బంధం చేసి ధర్నా కార్యక్రమాలు చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడిగేల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల ప్రధాన కార్యదర్శి మైపాల్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెం శ్రీకాంత్,జంగం లింగం, ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

# రామారెడ్డి ముదిరాజ్ నూతన పాలకవర్గం ఎన్నిక

– జాతీ జెండా ఆవిష్కరణ – ఉగాది పచ్చడి వితరణ





**రామారెడ్డి మార్చ్ 31 (ప్రజా జ్యోతి)** ముదిరాజ్ సంఘం నూతన పాలకవర్గం శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షులుగా బైండ్ల నర్సింలు, ఉపాధ్యక్షులు మోషంపల్లి రాములు, సెక్రటరీ చాత్రాబోయిన నవీన్, కోశాధికారి చతర బోయిన నర్సింలు, వారి పాలకవర్గం శనివారం రాత్రి పదవి బాధ్యతలు స్వీకరించారు. అధ్యక్షుడు బైండ్ల నర్సింలు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను ఎన్నుకున్నందుకు అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ సంఘం యొక్క బలోపేతానికి కృషి చేస్తానని, అదేవిధంగా అందరికీ అందుబాటులో ఉండి మా యొక్క పాలకవర్గం సభ్యుల సహకారంతో, ఎల్లవేళలా తమకి ఇచ్చిన సమయాన్ని వృధా చేయకుండా సంఘ సభ్యులకు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అదేవిధంగా ఉగాది పండుగను పురస్కరించుకొని ముదిరాజ్ జాతి జెండాను ఆవిష్కరించారు. తదుపరి పచ్చడి వితరణ నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో పాలకు వర్గ సభ్యులు, సంఘ సభ్యులు, పాండిలవారీగా అధ్యక్షులు వారి పాలకవర్గం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు

– భక్తిశ్రద్ధలతో ముస్లింల ప్రార్థనలు





**నాగిరెడ్డి పేట్,మార్చి31(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డి పేట్ మండలంలోని మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పవిత్రమైన రంజాన్ మాసంలో నెలరోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు ఆచరించిన ముస్లిం సోదరులు ఆదివారం నెలవంక కనిపించడంతో సోమవారం రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు ఇందులో భాగంగా సోమవారం ఈద్గాల వద్దకు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికొకరు ఆలింగం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ప్రేమ,సోదర భావం, శాంతికి చిహ్నమే రంజాన్ పర్వదినమన్నారు. ప్రతి ఏడాది హిందూ,ముస్లిం సోదరులు కలిసి ఇక్కడ రంజాన్ పర్వదినాన్ని జరుపుకొని మతసామరస్యాన్ని చాటుకోవడం స్ఫూర్తిదాయకమన్నారు. 30 రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు ఉండి అల్లా అనుగ్రహం పొందుతారని తెలిపారు. పలు చోట్ల పోలీసులు ముస్లింల మత ప్రార్థనలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. రంజాన్ పండుగ సందర్బంగా ముస్లిం సోదరులకు పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయనాయకులు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# నల్లపోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే

– పూర్ణ కుంభంతో స్వాగతం పలికిన ఆలయ కమిటీ



**నాగిరెడ్డి పేట్,మార్చి31(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డి పేట్ మండల కేంద్రంలోని నల్ల పోచమ్మ దేవాలయంలో ఏల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం ఆలయ పండితులు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావును వేద మంత్రాలతో అశీర్వచనం చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని,జాతర ఉత్సవాలలో భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకూడదని సౌకర్యార్థం మేరకు ఆలయం ఎదుట హైమస్ట్ లైట్లను చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి దివిటీ కిష్టయ్య,క్రమశిక్షణ కమిటీ సభ్యులు రాంచంద్రారెడ్డి,మండల మైనారిటీ ప్రెసిడెంట్ ఇమాం,మండల యూత్ ప్రెసిడెంట్



శ్రీరామ్ గౌడ్,మండల ఉపాధ్యక్షులు సుధాకర్, గోపాల్ పెట్ గ్రామా అధ్యక్షులు శేఖర్,ఏల్లారెడ్డి నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు గులాం హుస్సేన్, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్ రాంరెడ్డి, నాయకులు, నర్సింహారెడ్డి, బాల్ రెడ్డి, సంజీవులు, సంతోష్ కుమార్, షాహిద్ పాషా, పోచాగౌడ్ ,ఆరిఫ్ ఆలయ కమిటీ చైర్మన్ హన్మంత్ రెడ్డి,సభ్యులు వెంకట్ రెడ్డి,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.


# నిషేదిత అల్ప్రజోలమ్ కలిగి ఉన్న నిందితులను అరెస్టు చేసి రిమాండ్కు తరలింపు



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 31** తేదీ 29.03.2025 నా నమ్మదగిన సమాచారం మేరకు బిచ్కుంద సీఐ నరేష్ తన సిబ్బంది తో కలసి మద్నూర్ గ్రామం లోని ఉదాతలవర్ సురేష్ గౌడ్ కుల వృత్తి నిర్వహించు వారి ఇంట్లో బాన్సువాడ డిఎస్పి సత్యనారాయణ ఉత్తర్వుల ప్రకారం సోదాలు చేయగా ప్రభుత్వం చే నిషేధించబడిన మత్తు పదార్థం అయిన ఆల్ఫాజోమ్ 110 గ్రాములు లభించిందనీ మద్నూర్ ఎస్సై విజయ్ తెలిపాడు. అన్నారు. ఇట్టి ఆల్ఫాజోమ్ ను కల్లులో కలపగా ఎక్కువ మత్తు వస్తదని తెలిపినాడు. వెంటనే సురేష్ గౌడ్ ను అదుపులోకి తీసుకొని విచారించగా తాను ఇట్టి అల్ప్రజోలమ్ ను దినేష్ కుమార్ మొహంతి హైదరాబాద్ లోని నాచారంలో గల వ్యక్తి వద్ద కొనుగోలు చేసినాడు అని తెలిపినాడు. వెంటనే సురేష్ గౌడ్ తో సహ బిచ్కుంద యస్ఐ తన సిబ్బందితో కలసి హైదరాబాద్ లోని నాచారం వద్ద గల టెంపుల్ ఆర్గానిక్ ల్యాబ్ వద్దకు వెళ్ళి, అక్కడ దినేష్ ను అదుపులోకి తీసుకొని విచారించగ ఇట్టి నిషేదిత అల్ప్రజోలమ్ ను కృష్ణ వద్ద కొని కొంత లాభంతో ఇతరులకు అమ్ముతాను అని బొడ్డు కృష్ణ అనే వ్యక్తిని కూడా చూపించాడు. తాను కృష్ణ వద్ద కొనుగోలు చేసిన అల్ప్రజోలమ్ ను మద్నూర్ లోని సురేష్ గౌడ్ తో పాటు మద్నూర్ ఈనాడు విలేఖరి అయిన శ్రీనివాస్ గౌడ్ కు వివిద సందర్భాలలో అమ్మినట్లు తెలిపినాడు. తదుపరి బొడ్డు కృష్ణని అదుపులోకి తీసుకొని విచారించగ నాచారం లోని టెంపుల్ ఆర్గానిక్ ల్యాబ్ నందు 8 రకాల ముడి సరకులను ఉపయోగించి ప్రభుత్వ నిషేధిత అల్ప్రజోలమ్ ను తయారు చేస్తానని చెప్పాడు. అదే విధంగా తాను తయారు చేసిన అల్ప్రజోలమ్ ను దినేష్ అనే వ్యక్తికి తక్కవ దరకు అమ్మగా పెద్ద మొత్తం లాభంతో అతడు ఇతరులకు అమ్ముతాడు అని తెలిపినాడు. చట్టప్రకారం పంచుల సమక్షంలో అట్టి నిషేదిత అల్ప్రాజోమ్ ను స్వాధీన పరచుకొని నేరస్తులపై ఇట్టి విషయంలో మద్నూర్ పోలీసు వారు నేరం సంఖ్య %జతీ చీశీ 58/2025 ఖ/о 8(ఛ), 22(ఛ), 29 చీణూూ ఖప్% కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించడం జరిగింధని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. నిందితుల వివరాలు మద్నూరు మండల కేంద్రానికి చెందిన సురేష్ గౌడ్, ప్రస్తుతం హైదరాబాదులో ఉంటున్నాడు అన్నారు, మేడ్చల్ కు చెందిన దినేష్ కుమార్, హైదరాబాద్ క చెందిన బొడ్డు కృష్ణ ఈ నిందితుల దగ్గర నుండి స్వాధీన పరుచుకున్నవి %ూా%1 దగ్గర నుండి అల్ప్రజోలం (110 గ్రాములు) మరియు ఒక మొబైలు ఫోన్ %ూా%2 దగ్గర ఒక మొబైలు ఫోన్%ూా%3 దగ్గర నుండి అల్ప్రజోలం (153 గ్రాములు) , 4 మొబైలు ఫోనులు, (8 రకాల ముడి సరకులు) (ఎ -1 నుండి ఎ - 3 లను అరెస్ట్ చేసి రిమాండ్ కొరకు కోర్టు ముందు హాజరుపర్చబడును, ఎ - 4 అయినా మద్దో ఈనాడు విలేఖరి శ్రీనివాస్ గౌడ్ పరారీలో ఉన్న మద్నూర్ ఈనాడు విలేఖరి శ్రీనివాస్ గౌడ్ ను త్వరలో పట్టుకుంటామన్నారు. జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు ఇట్టి కేసులో ముందస్తు సమాచార సేకరణ నుండి నేరస్తుల అరెస్టు చేయడంతో పాటు వారి వద్ద నుండి స్వాధీనం చేసుకున్న వస్తువుల వరకు చాకచక్యంగా వ్యవహరించిన మద్నూర్ యస్ఐ విజయ్, బిచ్కుంద సిఐ నరేష్, బాన్సువాడ డిఎస్పి సత్యనారాయణ లతోపాటు సిబ్బందిని జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర అభినంధించరాన్నారు. ఈ సందర్భంలో ఎస్పి కామారెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో నీషేదిత మత్తు పదార్థాలు కలిగి వున్న, సరఫరాచేసిన, అమ్మిన, వారిపై చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోబడతాయని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

# ఉగాది సందర్భంగా ఎడ్లబండ్లతో ఊరేగింపు





**రామారెడ్డి మార్చ్ 31 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలో ఉగాది పండుగను పురస్కరించుకొని రామారెడ్డి గ్రామంలో అత్యంత వైభవంగా బండ్ల ఊరేగింపును ఉత్సాహంగా ప్రదర్శించారు. అలంకరించి ఎడ్ల బండ్లను డప్పు చప్పుల మధ్య కన్నుల పండుగగా నిర్వహించారు. ఎడ్లబండ్ల ప్రదర్శనను తిలకించేందుకు మండల కేంద్ర ప్రజలతోనీ ప్రజలు భారీ సంఖ్యలో తిలకరించారు. ఈ ఎడ్ల బండ్ల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఎడ్లబండ్ల ప్రదర్శనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ఘర్షణలు తలెత్తకుండా స్థానిక పోలీసుల పర్యవేక్షణలో, ఉగాది పండుగను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.

# చెరువులో పడి తల్లితో పాటు ముగ్గురు పిల్లలు మృతి

– బట్టలు ఉతకడానికి వెళ్లి మృత్యుడిలోకి – కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలో ఘటన





**ఎల్లారెడ్డి మార్చి 30 (ప్రజా జ్యోతి)** పండగపూట చెరువులో పడి తల్లితో పాటు ముగ్గురు పిల్లలు మృతి చెందిన విషాదం సంఘటన ఆదివారం కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలోని వెంకటాపూర్ అగ్రహారంలో చోటు చేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వెంకటాపూర్ అగ్రహారానికి చెందిన బొమ్మరి లింగయ్య, ఎల్లారెడ్డి పట్టణంలో హామాలిగా పనిచేస్తున్నాడు. అతని భార్య మౌనిక 25 శనివారం మధ్యాహ్నం తమ గ్రామ శివారులోని పొలంలో నీళ్లు పారించి అక్కడి నుండి వెంకటాపూర్ అగ్రహారం పెద్ద చెరువు బ్యాక్ వాటర్ బట్టలు ఉతకడానికి ఇంటి నుంచి బయలుదేరింది. అతనితోపాటు అతని పిల్లలు మైథిలి (10), అక్షయ (9), విజయ్ (7) తాము కూడా వస్తామని అడగడంతో వారిని కూడా వెంట తీసుకెళ్లింది. మౌనిక బట్టలు ఉతుకుతుండగా అతని పిల్లలు స్నానం కోసం చెరువులో దిగారు. చెరువులో పూడిక తీయడం వల్ల లోతుగా ఉన్న గుంతల్లో పిల్లలు పడి గల్లంతయ్యారు. పిల్లలు గడ్డిగా కేకలు వేయడంతో రక్షించుకోవడానికి తన తల్లి మౌనిక కూడా నీటిలో దిగింది. వారితో పాటు మౌనిక నీటిలో మునిగిపోయింది. ఎల్లారెడ్డిలో పని ముగించుకొని ఇంటికి వచ్చిన లింగయ్య, తన ఇంట్లో తన భార్య పిల్లలు కనిపించకపోవడంతో లింగయ్య తన కుటుంబంతో కలిసి చుట్టుపక్కల గాలించారు. పొలం వద్ద చెరువు, చెరువు బ్యాక్ వాటర్ వద్ద చేరుకున్నారు. అక్కడ తన పిల్లల దుస్తులు చెప్పులు కనిపించడంతో అనుమానంతో ఎల్లారెడ్డి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఎల్లారెడ్డి పోలీసులు హుటాహుటిన అక్కడ చేరుకొని చెరువులో గాలింపు చర్యలు చేపట్టగా అర్ధరాత్రి, లింగయ్య భార్య మౌనిక తన పిల్లలు మైథిలి, విజయ్ ల మృతదేహాలు బయటపడ్డాయి. ఆదివారం ఉదయం అక్షర మృతదేహం లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. పూడిక తీత గుంత లోతు ఉండడం వల్ల లోతు తెలియక నీటిలో మునగడంతో వారి రక్షించడానికి తల్లి వెళ్లి మృత్యువాతకు గురై ఉండవచ్చని పోలీసులు నిర్ధారణకు వచ్చారు. మృతదేహాలను స్థానిక ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ మేరకు లింగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు.

# శ్రీ సీతారామచంద్ర రాజరాజేశ్వర స్వామి వారి ఉత్సవాలకు ఆహ్వానం



**రామారెడ్డి మార్చ్ 31(ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని అతి పురాతనమైన పవిత్రమైన ఉభయ ఆలయాలు శ్రీ సీతారామచంద్ర స్వామి, శ్రీ రాజరాజేశ్వర స్వామి వార్ల బ్రహ్మోత్సవ వేడుకల ఆహ్వాన పత్రిక ను స్థానిక ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు కి అందజేసి ఆహ్వానిచడం జరిగింది. ఎమ్మెల్యే చేతుల మీదుగా వాల్ పోస్టర్ ని ఆవిష్కరించారు. ఇట్టి కార్యక్రమం లో రామాలయ చైర్మన్ రంగు రవీందర్ గౌడ్, ఉత్సవ కమిటీ ప్రెసిడెంట్ గాండ్ల నర్సింలు, ఆలయ కమిటీ సభ్యులు రమేష్, రాజిరెడ్డి,గంగరాజాం గౌడ్, పిఎసిఎస్ వైస్ ఛైర్మెన్ పశుపతి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రసిడెంట్ ప్రవీణ్ గౌడ్, కాంగ్రెస్ మండల ప్రసిడెంట్ లక్ష్మ గౌడ్,చిన్న శంకర్ గౌడ్, తూర్పు రాజు, అంజయ్య, శ్రీనివాస్,సుదర్శన్, కుషనోళ్ల రమేష్, పటేన్ల రాజు, బి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ పోలీస్ స్టేషన్లో ఉగాది పండగ



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 31.** కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ లో ఉగాది పండుగ సందర్భంగా ఆదివారం ఉగాది పచ్చడి తయారుచేసి, అందరూ ఆనందముగా ఉండాలని, మంచి చెడులను ఆస్వాదించి జీవితములో మెరుగుపడాలని, ప్రజలందరికీ చట్ట ప్రకారముగా సేవలు అందించాలని కోరుకుంటూ, తెలుగు నూతన సంవత్సర ఉగాది పండుగ ను జరుపుకుని, పచ్చడిని సేవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ, ఎస్ఐలు కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్య సమాజ మందిరంలో విశ్వ వసునామ సంవత్సర జెండా ఆవిష్కరణ



**రామారెడ్డి మార్చ్ 31 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి ఆర్య సమాజ మందిరంలో నూతన సంవత్సర విశ్వా వసు నామ సంవత్సర



సందర్భంగా ఓం జెండాను ఎగురవేసి తదనంతరం యజ్ఞ కార్యక్రమంలో నూతన సంవత్సరానికి సంబంధించిన వేదమంత్రాలతో హారతులు ఇవ్వడం జరిగింది. రామారెడ్డి ఆర్య సమాజం వైపు నుండి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఇట్టి కార్యక్రమం 11 గంటలకు ముగిసింది. ఇందులో రామారెడ్డి అధ్యక్షులు గుండ హరినాథ్ ఆర్య, కార్యదర్శి గొల్లపల్లి లక్ష్మా గౌడ్, పడిగల శ్రీనివాస్, అంగులూరి ప్రకాష్, నవీన్,మాదాసు రాజలింగం, గుండ ఉమాకాంత్, సుప్పని గంగాధర్, అనంత లక్ష్మి, రామస్వామి,ఆర్య సమాజ అభిమానులు ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# బండి వారి మున్నూరు కాపు నూతన కార్యవర్గం ఎన్నిక



**రామారెడ్డి మార్చ్ 31 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని పోసానిపేట గ్రామంలో సోమవారం శ్రీ రాజరాజేశ్వరి బండి వారి మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా బండి పరశురాం, కోశాధికారి బండి శ్రీకాంత్, కార్యదర్శి కనగందుల నరసింహులు, ఉపాధ్యక్షులు బండి నరేష్, లను ఏకగ్రీవంగా సంఘ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది.

# కులమతాలకు అతీతంగా సేమియా పంపిణీ

**రామారెడ్డి మార్చ్ 31 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని



రంగంపేట గ్రామంలో రంజాన్ పండుగ సందర్భంగా షేక్ సైజుద్దీన్ తన సహృదయంతో హిందూ ముస్లిం తేడా లేకుండా గ్రామంలో అందరికీ రంజాన్ పండగ పురస్కరించుకొని సేమియా పంపిణీ చేయడం జరిగింది.

## క్రీడా స్ఫూర్తి తో ముందుకు సాగాలి

**-మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి**

తొగుట మార్చ్ 31 (ప్రజా జ్యోతి ) :
చదువులతో పాటు ఆటలపై కూడా యువకులు దృష్టి సారించాలని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు.. మండలం లోని మల్లన్నసాగర్ శివారులో క్రికెట్ పోటీలను అయన ప్రారంభించారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ . క్రీడలలో



గెలుపోటములు సహజమని, ఓటమి ని భవిష్యత్ గెలుపు కోసం మలుచు కోవాలన్నారు..క్రీడలతో శారీరక దారుఢ్యము తొ పాటు మానసిక వికాసం కలుగుతుందన్నారు. వెంకట్రావుపేట లో క్రికెట్ ఉన్నతి కోసం సహకారం అందిస్తున్న లింగంపేట కోటి, పాత్కుల యాదగిరి, పోతరాజు స్వామి తదితరులను అభినందించారు.. తనవంతు సహకారం అందిస్తామన్నారు..వెంకట్రావుపేట లో క్రికెట్ గ్రౌండ్ లేకపోవడం తొ యువకులు తాత్కాలికంగా ఇక్కడ గ్రౌండ్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. వెంకట్రావుపేట, కొల్గూర్, జప్తి లింగారెడ్డిపల్లి, జట్ల మధ్య ట్రై సీరీస్ మ్యాచ్ నిర్వహించారు. కార్యక్రమం లో నాయకులు బండారు స్వామి గౌడ్, నేరెళ్ల వెంకటేష్ యాదవ్, పాత్కుల స్వామి, తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా రంజాన్ వేడుకలు

తోగుట మార్చ్ 31 (ప్రజా జ్యోతి):
మండలం లో పలు గ్రామాలలో సోమవారం రంజాన్ పండుగ వేడుకలు ముస్లింలు ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం ముస్లిం సోదరులు నూతన వస్త్రాలు ధరించి ఆయా గ్రామాలలో ఈద్ గల వద్ద



ప్రత్యేక ప్రార్ధనలు చేపట్టారు. చందాపూర్ వెంకటరావుపేట్ గ్రామంలో ముస్లిం సోదరులకు గ్రామస్తులు శుభాకాంక్షలు తెలియజేశారు. మండల కేంద్రంలో స్థానిక ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభించిన

**- చెరుకు శ్రీనివాస్ రెడ్డి**

తోగుట మార్చ్ 31 (ప్రజా జ్యోతి ):
మండలంలోని లింగాపూర్,గ్రామంలో పెద్దమ్మ తల్లి దేవాలయం వద్ద 15 లక్షలు సిసి రోడ్డు లింగారెడ్డి పల్లి గ్రామంలో మల్లన్న దేవాలయం వద్ద 20 లక్షలు సిసి రోడ్లకు 35 లక్షల నిధులతో సిసి రోడ్ల నిర్మాణ



పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం సింగిరాల మల్లన్న కు ప్రత్యేక పూజలు నిర్వించారు. లింగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ బూత్ అధ్యక్షులు బాట్టికాడి స్వామి, జిల్లా యూత్ నాయకులు నిరట్టి నర్సిములు,బిఆర్ఎస్ నాయకులు బాట్టికాడి యాదగౌడ్, చిలేవేరి యాదిరెడ్డి, బాట్టికాడి అంజగౌడ్ బిఆర్ఎస్ పార్టీ కి రాజీనామా చేసి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, మాజీ ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి,ఉపాధ్యక్షులు బెజ్జనబోయిన అనిల్, సీనియర్ నాయకులు చిలివెరీ రాంరెడ్డి, ఏన్నం భూపాల్ రెడ్డి,ఎన్నం మహిపాల్ రెడ్డి నిరంజన్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, సతయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు కొండల్ రెడ్డి, భీకానూరి కనకయ్య, నాయకులు జీడిపల్లి స్వామి, నరేష్, షఫీ. ప్రవీణ్, నాయకులు ప్రశాంత్, సాజిద్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు..

## సీఎంఆర్ఎఫ్ పేదలకు గొప్ప వరం

తొగుట మార్చ్ 31 (ప్రజా జ్యోతి):

సీఎంఆర్ఎఫ్ పేద ప్రజలకు గొప్ప వరమని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. దుబ్బాక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో తొగుట మండలం సంబంధించిన సీఎంఆర్ఎఫ్ చెక్కులు జప్తి లింగారెడ్డిపల్లి దుంపలపల్లి



యాదగిరి 30 వేలు లింగంపేట గ్రామానికి చెందిన దాసరి కనకవ్వ 16,500 ఘనాపూర్ కు చెందిన గంగసాని మల్లారెడ్డి 27,500 చెక్కులు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి

మెదక్( ప్రజాజ్యోతి )
పాపన్నపేట మండలంలోని దౌలపూర్



గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు శ్రీకాంత్ రెడ్డి తండ్రి డాక్టర్. రాజా శ్రీధర్ రెడ్డి ఆదివారం మరణించారు. ఈ విషయం నాయకుల ద్వారా తెలుసుకున్న మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి , తాజా మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి సోమవారం దౌలపూర్ గ్రామానికి చేరుకొని శ్రీకాంత్ రెడ్డి ని పరామర్శించారు. రాజా శ్రీధర్ రెడ్డి చనిపోవడం చాలా బాధాకర మన్నారు. శ్రీకాంత్ రెడ్డికి మనోధర్యాన్ని తెలిపారు. అదేవిధంగా కొత్తపల్లి గ్రామానికి చెందిన పిఎసిఎస్ చైర్మన్ త్యార్ల. రమేష్ గారి సతీమణి త్యార్ల. సుజాత ప్రమాదవశాత్తు నిన్న మరణించారు, త్యార్ల. రమేష్ ని పరమర్శించారు. వారికి మనో ధైర్యాన్ని తెలిపారు. వీరి వెంట మాజీ మండల రైతుబంధు అధ్యక్షులు. గడీల శ్రీనివాసరెడ్డి, తాజా మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు జగన్, మాజీ సర్పంచ్ లు ఆంజనేయులు, గురుమూర్తి గౌడ్. లింగారెడ్డి, తిరుపతి రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,నవీన్ గౌడ్, శ్రీనాథ్ రావు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు వడ్ల.కుబేర్, నాయకులు సొంగ. దుర్గయ్య,చావా బాపారావు, కొత్త వెంకటేశం, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున గౌడ్, మెదక్ పట్టణ కన్వీనర్ తాజా మాజీ కౌన్సిలర్ మామిళ్ళ. ఆంజనేయులు, మరియు కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యం.పద్మదేవేందర్ రెడ్డి

మెదక్ (ప్రజాజ్యోతి )
మెదక్ జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ లోని ఈద్గా వద్ద మైనారిటీ సోదరులు రంజాన్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ వేడుకల్లో మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బట్టి జగపతి,అకిరెడ్డి కృష్ణారెడ్డి,మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ లు పాల్గొని ముస్లిం మతం పెద్దలకు, సోదరులకు రంజాన్ (ఈద్ ముబారక్) శుభాకాంక్షలు తెలియజేశారు. ఈద్గా వద్ద ముస్లిం మత పెద్దలు సర్దార్ మమ్మ హుస్సేన్, శంషుద్దీన్, మహ్మద్ అలీ, కురనోద్దిన్ యూసుఫ్ లు ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ అంటూ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి, శేరి. సుభాష్ రెడ్డి లు మాట్లాడుతూ రంజాన్ పవిత్రత త్యాగం, శాంతి, సమానత్వానికి ప్రతీక అని అన్నారు.మత సామరస్యాన్ని పెంపొందించేందుకు ఇలాంటి



వేడుకలు ఎంతో దోహదపడతాయన్నారు. అన్ని మతాల ప్రజలు స్నేహభావంతో కలిసి ఉండాలని ఆకాంక్షించారు. ముస్లిం సోదర సోదరీమణులంతా పండగ పర్వదిన వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని, పవిత్ర ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బట్టి. జగపతి, కృష్ణ రెడ్డి, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల.మల్లికార్జున్ గౌడ్, పట్టణ కన్వీనర్ తాజా మాజీ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు, కౌ కన్వీర్ కృష్ణ గౌడ్, జుబేర్ అహ్మద్, నాయకులు మహమ్మద్, ఫజిల్, మధు, మోహన్, నాగేందర్, సంతోష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## చలో ఢిల్లీ... బీసీ గర్జన.

- **ఢిల్లీ కీ తరలిన మెదక్ జిల్లా బీసీ సంఘ నాయకులు..**
- **చట్ట సభల్లో జనాభా ధమాషా ప్రకారం సీట్లు కేటాయించాలి...**

వెల్దుర్తి (ప్రజా జ్యోతి) మార్చి 31
ఢిల్లీ లో బీసీ పోరుఘర్జనకు మెదక్ జిల్లా బీసీ సంగం నేతలు పెద్ద ఎత్తున ఢిల్లీ కీ బయలు దేరీ వెళ్లారు. తెలంగాణ సర్కారు బీసీ ల కోసం ప్రవేశ పెట్టిన 42 శాతం పార్లమెంటు లో ప్రవేశ పెట్టాలని, తర, తరాలుగా అగ్రవర్ణాల చేతిలో బీసీ లను ఓట్లు వేసే యంత్రాలుగా జండా మోసే కూలీలుగా మార్చారని, ఇఇప్పటికైనా చట్ట సభల్లో జనాభా ధమాషా ప్రకారం సీట్లు కేటాయించాలని, మే మెంతో మాకు అంత దిశగా వాటా ఇవ్వాలని,



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కూడా బీసీలకు మద్దతు తెలిపితే ఎంతో మేలు జరుగుతుందని వారు డిమాండు చేసారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా సుమారు 100 మంది బీసీ ప్రతినిధులు ఢిల్లీ కీ బయలు దేరీ వెళ్లారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బీసీ వైస్ ప్రెసిడెంట్ చిన్న లింగ్ మళ్ళీ ఖార్జున్ గౌడ్, బీసీ సంఘం సెక్రటరీ యాదగిరి యాదవ్, బీసీ సంఘం నర్సాపూర్ ఇంచార్జ్ నరేందర్ గౌడ్,మాజీ ఎంపీటీసీ, సర్పంచ్ రమేష్, సమంత్ గౌడ్, యాదగిరి, ఎగొండ, శ్రీకాంత్ క్రమశిక్షణ కమిటీ ప్రెసిడెట్ గణేష్ ముదిరాజు పాల్గొన్నారు.


## మతసామరస్యాలకు ప్రతీక రంజాన్

**- మెదక్ పట్టణంలోని పలు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ఎమ్మెల్యే**
**- పవిత్ర ఉపవాస దీక్షలతో రంజాన్ మాసం పూర్తిచేసుకోవడం విశేషం**

మెదక్ (ప్రజాజ్యోతి )
మతసామరస్యాలకు ప్రతీక రంజాన్ పండుగ అని మెదక్ ఎమ్మెల్యే డా.



మైనంపల్లి రోహిత్ అన్నారు. సోమవారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకోని మెదక్ పట్టణంలోని నవాపేట, గాంధీనగర్ లోని ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ కు పూలగుచ్చం అందజేసి స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్రంగా నలపై రోజుల పాటు ఉపవాస దీక్షలతో ఉంటూ రంజాన్ మాసం ను పూర్తిచేసుకోవడం విశేషం అని ఆయన అన్నారు. అనంతరం ముస్లీం మత పెద్దలకు, కార్యకర్తలకు, నాయకులకు రంజాన్ పర్వదిన శు



భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అరునార్తి రమణ, బొజ్జ పవన్, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, తాజా మాజీ కౌన్సిలర్ లు దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, దాయర రాజలింగం, బట్టి జగపతి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హఫీజ్ మోల్సాబ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మేడి మధుసూదన్ రావు, సమీ, లక్ష్మీనారాయణ గౌడ్, దుర్గప్రసాద్, నిఖిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉమర్, తాహేర్, అంజద్, మైసన్, రిజ్వాన్, బాని, డిజె రితీష్, మున్నా, శివరామక్రిష్ణ, శ్రీను లతో పాటు ముస్లీం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పేద వధువుకి ఆపన్న హస్తం

**ఆర్థిక సాయంతో మాజీ ఎంపీటీసీ శ్రీకాంత్ నాయక్ చేయుత**

ప్రజా జ్యోతి రేగోడ్:
ఒక పేదింటి వధువుకు అండగా నిలిచారు మాజీ ఎంపిటిసి శ్రీకాంత్ నాయక్.
రేగోడు మండలం బురాన్ వాడి తండాకు చెందిన గిరిజన అమ్మాయి పెళ్లికి తన వంతు 5000/- ఆర్థిక సహాయం అందజేసి ఆదర్శంగా నిలిచారు. బురన్ వాడి తండాకి చెందిన ముత్యలి బాయి కూతురు పెళ్లికి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సర్దార్ నాయక్ పుల్యా నాయక్ , అంబిర్యా నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు దుర్గ నాయక్ , లక్ష్మణ్ నాయక్ , ధర్మానాయక్, అంబ్రియా నాయక్, శంకర్ నాయక్, తులసిరామ్ తదితరులు పాల్గొన్నారు



## కోటి తలంబ్రాల దీక్షలో మాజీ సర్పంచ్ రాములుగౌడ్ దంపతులు

**గోటితో వడ్లను ఒలిచి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజుకు అందజేశారు**

రాయపోల్ మార్చి 31 ప్రజా జ్యోతి
భద్రాచల సీతారాముల కళ్యానానికి అందించే కోటి తలంబ్రాల దీక్షలో సోమవారం నాడు మార్కుక్ మండలం అంగడికిష్టాపూర్ మాజీ సర్పంచ్ దుద్దెడ రాములు గౌడ్



దంపతులు పాల్గొని రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను వలిచారు. అనంతరం శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు గారికి అందజేసి రామభక్తిని చాటుకున్నారు.
అనంతరం మాజీ సర్పంచ్ దుద్దెడ రాములు గౌడ్ దంపతులు మాట్లాడుతూ మా చేతులతో ఒలిచిన ఈ గోటి తలంబ్రాలు సాక్షాత్తు భద్రాచల కల్యానానికి వెళ్లడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి పుణ్య కార్యక్రమంలో మమ్మల్ని కూడా బాగా స్వాములను చేసిన రామకోటి రామరాజు కృషి, పట్టుదల అమోగం అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ దైవ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

## ఉగాది చిత్రం వేసిన రామకోటి రామరాజు

**విశ్వావసు నామ సంవత్సరం అందరికీ శుభం కలగాలి**

రాయపోల్ మార్చి 31 ప్రజా జ్యోతి
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉగాదిని పురస్కరించుకొని ఉగాది చిత్రాన్ని అద్భుతంగా సబ్బుబిళ్ళ






మీద చిత్రించి శుభాకాంక్షలు తెలిపారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సంవత్సరం అందరికీ శుభాలు కలగాలని తీపి, చేదు కలిసిందే జీవితం. కష్టం, సుఖం తెలిసిందే జీవితం. ఆ జీవితంలో ఆనందోత్సవాలన్ని పూయించేందుకే ఈ సంవత్సరం వచ్చిందన్నారు.

## ఊరూరా ఉగాది ఉత్సవాలు

జగదేవపూర్:మార్చి31(ప్రజాజ్యోతి)
ఉగాది ఉత్సవాలు ఊరురా ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఇళ్లను శుభ్రం చేసి మామిడి వేప



తోరణాలను కట్టి, గ్రామ దేవతలకు పచ్చడి పోసి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం ఆయా గ్రామాలలో ప్రధాన కూడలి వద్ద, దేవాలయాల వద్ద, పంచాయతీ కార్యాలయాల వద్ద పండితులు పంచాంగం చెప్పారు. పంచాంగం వినడానికి గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరై పంచాంగం విన్నారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇందూర్ మల్లికార్జున దేవాలయంలో కోటి తలంబ్రాల దీక్ష

**రామయ్య కల్యానానికి నిజామాబాద్ నలుదిశల నుండి తలంబ్రాలు**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా శ్రీకారం చుట్టిన రామకోటి రామరాజు రాయపోల్ మార్చి 31 ప్రజా జ్యోతి గజ్వేల్ లోని రామకోటి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు పిలుపు మేరకు భద్రాచల సీతారాముల కల్యానానికి నిజామాబాద్ జిల్లా నలు మూలల నుండి వందలాది భక్తులు కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొని గోటితో వడ్లను ఒలిచి శ్రీరామకోటి భక్త సమాజం సంస్థకు అందజేస్తున్నారు. అందులో భాగంగా ఇందూర్ లోని మల్లికార్జున దేవాలయంలో సోమవారం నాడు భక్తులు రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను ఒలిచి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజుకు అందజేశారు. గోటి తలంబ్రాల్లో పాల్గొనడం ఇది రెండోసారి అని సంతోశాన్ని వ్యక్తం చేశారు. మేము వెళ్ళలేకున్నా మేము ఒలిచిన తలంబ్రాలు రామయ్య కళ్యానానికి వెళ్లడం ఎన్నో జన్మల పుణ్యమో అని భక్తులు ఆనందాన్ని తెలియజేశారు.



# సర్వ మతాల సారాంశం ఒక్కటే..!

- షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"
- షాద్ నగర్‌లో ఘనంగా రంజాన్ ప్రార్థనలు
- వేలాదిగా ఈద్గాకు తరలివచ్చిన ముస్లిం సోదరులు
- ప్రార్థనల అనంతరం అలైబలైలతో శుభాకాంక్షలు
- ఈద్గా వేదికపై ఇస్లాం గురువుల కీలక ప్రసంగాలు




**ఫరూక్నగర్, మార్చి 31 ప్రజా జ్యోతి (ప్రతినిధి) :** ఈ ప్రపంచంలో సర్వ మతాల సారాంశం ఒక్కటేనని, సర్వ ధర్మాలు జీవకోటి పరిరక్షణ కోసం తోడ్పాటును అందిస్తాయని షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్, ఫరూక్ నగర్‌లో రంజాన్ పండుగను పురస్కరించుకుని సోమవారం పెద్ద ఎత్తున ఈద్గా వద్ద ప్రార్థనలు జరిగాయి. దీనికి ఈ ప్రాంతం లోని ముస్లింలు పెద్ద ఎత్తున ఈద్గా వద్దకు వేలాదిగా తరలి వచ్చారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితర కాంగ్రెస్ శ్రేణులు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ అలైబలై చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను పలువురు ప్రముఖులు ఈద్గా వద్ద ప్రత్యేకంగా కలుసుకున్నారు వారందరికీ ఎమ్మెల్యే రంజాన్ పండుగ శుభాకాంక్షలు స్వయంగా తెలియజేశారు. సీనియర్ జర్నలిస్టు కేపీ తదితర మైనార్టీ సోదరులను కలిసి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. అన్ని మత గ్రంథాల సారాంశం, వాటి ధర్మాలు ఒకటేనని తెలిపారు. రంజాన్ మాసంలో నెల రోజులపాటు జడ్పి ఉపవాస దీక్షల కారణంగా ఎంతో మహత్యం ఉంటుందని వాటి వల్ల మానవాళి ప్రశాంతమైన జీవనం కొనసాగిస్తారని పేర్కొన్నారు. పేదలను ఆదుకోవడం, దానధర్మాలు చేయడం ఈ మాసం ప్రత్యేకత అని పేర్కొన్నారు.

**ఘనంగా రంజాన్ ప్రార్థనలు :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఈద్గా వద్ద సోమవారం పెద్ద ఎత్తున ఈదుల్ ఫితర్ నమాజ్ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా మత పెద్దలు అనేక విషయాలను ముస్లిం సోదరులకు బోధించారు. ఉపవాసాలు, దానధర్మాలు, ప్రత్యేక నమాజ్‌లు, ఆరాధనలతో రంజాన్ మాసం ముగిసిందనీ తనపట్ల భక్తిని, నమ్మకాన్ని మరింత పటిష్టపరచుకొనే అవకాశాన్ని విశ్వాసులకు అల్లాహ్ అనుగ్రహించాడన్నారు. దీనికి కొనసాగింపుగా... రంజాన్ మాస ఉపవాసాలను పూర్తి చేసిన తరువాత... తదుపరి మాసమైన షవ్వాల్‌లో ఆరు రోజులు ఉపవాసాలు చేసే సంప్రదాయం ఉంది. సాధారణంగా... 'ఈద్-ఉల్-ఫితర్' జరుపుకొన్నాక... రెండో రోజు నుంచి ఈ ఉపవాసాలను పాటిస్తారనీ ఎవరైతే రంజాన్ ఉపవాసాలు చేసి, ఆ తరువాత షవ్వాల్ మాసంలో ఆరు రోజులు ఉపవాసాలు ఉంటారో... వారు ఏడాదంతా ఉపవాసాలు చేసినట్టేనని దైవ ప్రవక్త మహమ్మద్ తెలిపారనీ మత పెద్దలు సూచించారు. రంజాన్ ఉపవాసాలను, షవ్వాల్ ఉపవాసాలను పాటించిన వారు తల్లి గర్భంలోంచి అప్పుడే పుట్టినంత పవిత్రులవుతారని, వారు ఎప్పుడూ ఉపవాసాలు పాటిస్తున్నవారిగా పరిగణన పొందుతారని హదీస్ గ్రంథం చెబుతోంది. ఎల్లప్పుడూ ఉపవాసం పాటించడం గురించి తనకు ఎదురైన ఒక వ్యక్తి అడిగిన ప్రశ్నకు దైవ ప్రవక్త సమాధానం ఇస్తూ "రంజాన్ ఉపవాసాలతో పాటు తరువాతి నెలలోని (ఆరు రోజుల) ఉపవాసాలను కూడా పాటించు. అలాగే బుధ, గురువారాల్లో ఉపవాసం ఉండు. దీనివల్ల నువ్వు ఎల్లప్పుడూ ఉపవాసాలు పాటించేవాడిగా పరిగణన పొందుతావు" అని చెప్పారు. "ఎవరైనా రంజాన్ మాసమంతా ఉపవాసాలు ఉంటే... అతనికి పది నెలల పుణ్యం వస్తుంది. షవ్వాల్‌లోని ఆరు రోజుల ఉపవాసాల వల్ల అరవై రోజుల పుణ్యం లభిస్తుంది. ఈ విధంగా పన్నెండు నెలలు... అంటే ఏడాది కాలం ఉపవాసాలు చేసినంత పుణ్యం వారికి దక్కుతుంది" అని దివ్య గ్రంథాలు పేర్కొంటున్నాయి. కాగా, "రంజాన్ మాసంలో చేసిన ఉపవాసాల్లో ఏవైనా పొరపాట్లు జరిగితే... షవ్వాల్ ఉపవాసాల ద్వారా ఆ పొరపాట్లను అల్లాహ్ మన్నిస్తాడు. నమాజ్‌లలో ఏర్పడిన లోపాలను తొలగిస్తాడు" అని పూర్వ ఉలేమాలు (ఇస్లాం గురువులు) స్పష్టం చేశారనీ ఈ సందర్భంగా రంజాన్ వేడుకల సందర్భంగా ఈద్గా వేదికపై ప్రసంగాలు చేశారు..

# ఘనంగా డాల్ఫిన్ ఇండోర్ స్విమ్మింగ్ పూల్ ప్రారంభోత్సవం



**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 31 ప్రజా జ్యోతి :** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని కుం ట్లూరు రోడ్డు మదర్ డైరీ సమీ పంలోని కొలను శివారెడ్డి కాలనీలో నూతనంగా డాల్ఫిన్ ఇండోర్ సిమ్మింగ్ పూల్ ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి,బిజెపి పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, మాజీ పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్య గౌడ్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలు ముఖ్య అతిథులుగా విచ్చేసి డాల్ఫిన్ ఇండోర్ స్విమ్మింగ్ పూల్ నిర్వాహకులు వెలిమినేటి ప్రకాశ్ రెడ్డి, సామ మహేందర్ రెడ్డి లతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డాల్ఫిన్ ఇండోర్ స్విమ్మింగ్ పూల్ నిర్వాహకులు మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని హయత్ నగర్ పరిసర ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం కుంట్లూరు రోడ్డులో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పెద్దలకు 150 రూపాయలు, చిన్నారులకు 100 రూపాయలుగా ఎంట్రీ ఫీజును నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సుప్రసేనా రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు జోర్కా రాము,కడారి యాదగిరి, పారంద.సాయి, మాజీ కౌన్సిలర్ అజ్మీర్ హరి సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ సీయూ భూముల వేలాన్ని వెంటనే నిలిపి వేయాలి-రవీందర్ యాదవ్

- వర్సిటీ భూములను అమ్మాలి అనుకోవడం దుర్మార్గం
- హెచ్ సీయూ ప్రతిష్టతను దెబ్బ తీసేలా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు
- కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ మండిపాటు
- లేని పక్షంలో ఉద్యమం ఉధృతం చేస్తామని స్పష్టం



**శేరిలింగంపల్లి, మార్చ్ 31 (ప్రజాజ్యోతి):** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములను అమ్మకానికి పెట్టేందుకు కుట్రలు పన్నుతుండటంపై మండిపడ్డారు. హెచ్ సీయూ భూములను అమ్మాలని చూడటం అన్యాయమని ధ్వజమెత్తారు. యూనివర్సిటీ భూములను అక్రమంగా అమ్మి సొమ్ము చేసుకోవాలనుకోవడం దారుణమన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో హెచ్ సీయూ యూనివర్సిటీ ప్రాంతంలో జీవ వైవిధ్యాన్ని కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. 400 ఎకరాల భూములను వేలం వేయాలని ప్రక్రియను వెంటనే నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ పరిధిలోని పచ్చని చెట్లను నరికివేయడానికి ప్రభుత్వం పాల్పడటం కరెక్ట్ కాదన్నారు. ఆదివారం వర్సిటీ ప్రాగణంలో జేసీబీలతో చెట్లను కూల్చివేసి నేలను చదును చేసేందుకు పాల్పడ్డారని,అడ్డు వచ్చిన విద్యార్థులపై ఇష్టారాజ్యంగా దాడులు చేయడంపై రవీందర్ యాదవ్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. విద్యార్థులతో ఆటలు ఆడోద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పోలీసుల ద్వారా భయ పెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. ప్రతిష్టాత్మకమైన సెంట్రల్ యూనివర్సిటీని కాంగ్రెస్ ప్రభుత్వం భ్రష్టు పట్టించాలనే కుట్రలు పన్నుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 400 ఎకరాలను వేలం వేయాలనుకునే నిర్ణయాన్ని వెంటనే నిలిపివేయాలని, లేదంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని రవీందర్ యాదవ్ హెచ్చరించారు.

# ప్రశాంతంగా రంజాన్ వేడుకలు

- క్రమశిక్షణ దాతృత్వానికి ప్రతీక రంజాన్
- తాండూర్ ఎమ్మెల్యే బీఎంఆర్





**తాండూర్ మార్చి 31ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాండూర్ మండలం ఖాంజాపూర్ గ్రామ శివారులోని ఈద్గా వద్ద జరిగిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి,ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి తాండూరు పట్టణ సమీపంలో గల ఈద్గాలో జరిగిన రంజాన్ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లింలతో కలిసి ప్రార్థనలు నిర్వహించిన తదుపరి ముస్లీం సోదరులను ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ చెబుతూ ముస్లింలను పలకరించి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగలను ఎంత పవిత్రంగా జరుపుకుంటామో అదేవిదంగా విధంగా అందరూ కలిసి సోదర భావంతో ఉండాలని పిలుపునిచ్చారు. పండుగలు జరుపుకునేందుకు ప్రభుత్వం సైతం అందరికీ తోడ్పడును అందిస్తుందన్నారు. ఈ వేడుకలలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డాక్టర్ సంపత్ కూమార్, మైనార్టీ నాయకులు అబ్దుల్ రాహుఫ్, మాజీ జెడ్పీటీసీ ధారసింగ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ళ బాల్ రెడ్డి, సొసైటీ చైర్మన్ సురేందర్ రెడ్డి,తాండూర్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షుడు లొంక నర్సిములు, మత్స్యశాఖ జిల్లా అధ్యక్షుడు శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగప్ప, నాయకులు పట్లోళ్ళ నర్సిములు, కరణం పురుషోత్తం రావ్ , వడ్డే శ్రీనివాస్, ప్రభాకర్ గౌడ్, బంటు వేణు, సంతోష్, ఉదయ్ భాస్కర్, రాజు, హన్మంతు, అనిల్, కలాల్ చంద్రశేఖర్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

# క్రిస్టియన్, మైనారిటీలపై దాడులు ఆపాలి

- పాస్టర్ ప్రవీణ్‌ను హత్య చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి
- అత్య వెనుక ఉన్న మతోన్మాద కుట్రలను వెలికి తీయాలి




**మోమిన్ పేట్ మార్చి 31 (ప్రజా జ్యోతి) :** పాస్టర్ ప్రవీణ్ మృతికి కొవ్వొత్తులతో సంతాపం తెలిపిన క్రిస్టియన్ సంఘాలు పాస్టర్ ప్రవీణ్ ను హత్య చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని క్రిస్టియన్ సంఘాలు డిమాండ్ చేశారు. మోమిన్ పేట్ మండల కేంద్రంలో గల పాత బస్టాండ్ నుంచి కొత్త బస్టాండ్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వచించారు. ఈ సందర్భంగా పాస్టర్ను హత్య చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాస్టర్ అరిగే సుధాకర్ మాట్లాడుతూ... దేశంలో రోజు రోజుకు క్రిస్టియన్ మైనార్టీలపై రోజు రోజుకు దాడులు హత్యలు, అత్యాచారాలు పెరిగిపోతు న్నాయి. దాడులు వెనుక దాగి ఉన్న మతోన్మాద కుట్ర దారులను వెలికి తీసి వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కేంద్ర రాష్ట్ర పాలకులను డిమాండ్ చే స్తున్నాము. భారతదేశం లౌకిక ప్రజాస్వామ్య దేశం, మత సమరసాన్ని కాపాడుదాం, భారత రాజ్యాంగా న్ని కాపాడుకుందాం.. కొంతమందికుట్ర దారులు, దేశద్రోహులు, దేశ వ్యతిరేకులు, రాజ్యాంగ వ్యతిరే కులు కావాలనే పక్కా ప్లాన్ ప్రకారం మత కలహాలు సృష్టించి రాజకీయ పబ్బం కోసం దాడులకు పాల్పడుతున్నారు. ఈ పాలకులు, రాజ్యం కలగజేసుకుని దాడులకు పాల్పడుతున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకొని కటినంగా శిక్షించాలని పాలకులకు డిమాండ్ చేస్తున్నాము. పాలకులు చట్టాలను పటిష్టం గా అమలు చెయ్యాలి. లేనిచో పెద్ద ఎత్తున పోరాటాల కు పిలుపునిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో పాస్టర్ అరిగే సుధాకర్ వివిధ క్రిస్టియన్ సంఘాల పాస్టర్లు క్రిస్టియన్ సంఘాలు క్రైస్తవ సోదర సోదరీమణులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ధర్జాగా చెరువు స్థలం కబ్జా



- కళ్లు మూసుకున్న అధికారులు
- లంచాలు పుచ్చుకొని మౌనం పాటిస్తున్న అధికారులనీ గ్రామస్తుల ఆరోపణ
- వరుస సెలవులను ఆసరాగా చేసుకొని నిర్మాణం పూర్తి చేసి రంగులు వేసుకొన్న కబ్జాదారులు



**శేరిలింగంపల్లి, మార్చ్ 31 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని చెరువులు, కుంటలను కాపాడుతామని ఎంతో అర్భాటంగా ప్రారంభించిన హైడ్రాకు తాజాగా జరుగుతున్న కబ్జాల విషయం తెలియయడం లేదు అంటే ఎవరు నమ్మరు. ఎందుకంటే ప్రభుత్వంలో పనిచేస్తున్న అధికారులకు రాష్టంలోని అన్ని ప్రాంతాలు,వ్యవస్థలు,వివిధ శాఖలకు సంబంధించిన వివరాలు అధికారుల వద్ద ఉంటాయి. కానీ ఎవరైనా అడిగితే మాత్రం తెలియదు, అవునా చూస్తాము అంటారు. శేరిలింగంపల్లి మండల పరిధిలోనీ మక్త మహబూబ్ పేట్‌లోని పెద్ద కుంట చెరువు 121 సర్వే నెంబర్‌లో గల చెరువు స్థలం లో దాదాపు 300 గజాల కు పైగా ఉన్న స్థలాన్ని కబ్జా చేసి, మక్త గ్రామానికి చెందిన మరో నాయకున్ని అడ్డం పెట్టుకొని పెద్ద రేకుల రూమ్ కట్టి, చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాడు. ఎక్కడ కబ్జా జరిగినా వెంటనే చర్యలు తీసుకొనే అధికారులను డబ్బు కట్టలతో చర్యలు తీసుకోకుండా ఉన్నారు. కబ్జా దారులు నాయకుల అండదండలతో అధికారులు చర్యలు తీసుకోకుండా అడ్డుకట్ట వేసి యదేచ్ఛగా కబ్జా స్థలంలో నిర్మాణం పూర్తి చేశారు. వరుస సెలవులు రావడంతో కూడా కబ్జా దారులకు కల్సివచ్చింది. వెంట వెంటనే నిర్మాణం పూర్తి చేసి రంగులు వేసి పాత నిర్మాణాల్లో కలిపేసే ప్రయత్నం చేసి అధికారుల కళ్ళకు గంతలు కట్టారు. ఎక్కడ సుందరి కరణ? నగరంలోని చెరువులను సుందరీకరిస్తామని చెప్పి ఇటీవల ఓ సంస్థకు సుందరీ కరణ పనులు అప్పగించారు. ఇదే అధనుగా భావించిన కబ్జా దారులు తమ అక్రమ నిర్మాణాన్ని సుందరీకారణ పేరుతో సుందరికరించుకున్నారు. సుందరి కరణ పేరుతో కబ్జాలను ప్రోత్సహిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ విషయం ఇరిగేషన్, టౌన్ ప్లానింగ్ అధికారులకు తెలుసనీ అందరిని డబ్బులతో మ్యానేజ్ చేసి, అందరికి వాటాలు ఇచ్చి కబ్జా చేశారనీ, ఈ విషయంలో అన్ని శాఖల అధికారులు తమకే అనుకూలంగా ఉన్నారని సదరు కబ్జా దారులు చెప్పుకోవడంలో అర్థం ఏంటో వారికే తెలియాలని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు కల్సి కబ్జా స్థలాన్ని కాపాడాలని పర్యావరణ వేత్తలు కోరుతున్నారు. పత్తా లేని హైడ్రా... చెరువులను కుంటలను కాపాడుతామని కొన్నాళ్ళు హడావిడి చేసి ఇప్పుడు సైలెంట్ అయ్యారు. నీటి వనరులు పెంచడం కోసం ఏర్పాటైన హైడ్రా ఎక్కడా అని ఇరిగేషన్ అధికారులు చెరువును కాపాడడం కోసం ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంలో ఆంతర్యం ఏమిటనీ గ్రామస్తులు ప్రశ్నిస్తు న్నారు. అధికారులకు తెలిసే జరుగుతుందనీ, అందుకే హైడ్రా అధికారులు పత్తా లేకుండా పోయారనీ వారు ఆరోపిస్తున్నారు. కాపాడాల్సిన అధికారులే చెరువులు, కుంటలను కబ్జా దారుల నుండి కాపాడాల్సింది, పోయి ఏమి తెలియనట్లు చూసి చూడనట్లు వదిలేశారు. చెరువును సుందరికరించాల్సింది పోయి కబ్జా దారులను వదిలేస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి కబ్జా స్థలాన్ని కాపాడి కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలనీ పర్యావరణ వేత్తలు కోరుతున్నారు.

# పాప్ సంస్కృతి, సృజనాత్మకతను ప్రోత్సహించే భారత్ అతిపెద్ద కాస్ప్లే ఛాంపియన్షిప్‌కు ఆతిథ్యమివ్వనున్న వేవ్స్-2025

WAVES
World Audio Visual & Entertainment Summit
Connecting Creators, Connecting Countries

**మార్చ్ 31 (ప్రజాజ్యోతి):** క్రియేటర్స్ ట్రీట్, తెలంగాణ ప్రభుత్వ ఎపికో కాన్ భాగస్వామ్యంతో, ఐసీఏ ఇండియన్ కామిక్స్ అసోసియేషన్, ఫోర్బిడెన్ మీడియా అండ్ ఎంటర్టైన్‌మెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎంఇఎఐ), తెలంగాణ వీఎఫ్ఎక్స్ అనిమేషన్ అండ్ గేమింగ్ అసోసియేషన్ (టీవీఏజీఏ), భారత ప్రభుత్వ సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ వేవ్స్ కోస్ప్లే ఛాంపియన్‌షిప్‌ను సగర్వంగా ప్రకటించాయి. ఇది భారతదేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన కోస్ప్లే పోటీగా నిలవనుంది. 2025 మే 1 నుంచి 4 వరకు ముంబయిలో జరుగనున్న వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్టైన్‌మెంట్ సమిట్ (వేవ్స్)– 2025 లో ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్‌ను నిర్వహించనున్నారు. దేశంలోని అత్యంత ప్రతిభావంతులయిన కోస్ప్లేయర్లను ఈ కార్యక్రమం ఒక్కచోట చేర్చి, పాప్ సంస్కృతి ప్రపంచంలో వారి కళాత్మకత, అంకితభావం, నైపుణ్యాన్ని ఘనంగా ఆవిష్కరించనుంది. వేవ్స్ కోస్ప్లే ఛాంపియన్‌షిప్ గురించి వేవ్స్ కోస్ప్లే ఛాంపియన్షిప్ దేశంలోని వేగంగా అభివృద్ధి చెందుతున్న కోస్ప్లే సముదాయాన్ని ప్రోత్సహించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రపంచ స్థాయి వేదికను అందిస్తూ, పాల్గొనేవారికి తమ నైపుణ్యాన్ని, సృజనాత్మకతను, పాప్ సంస్కృతి పట్ల ఉన్న అభిరుచిని ప్రదర్శించడానికి ఇది గొప్ప అవకాశాన్ని కల్పిస్తుంది. ఈ ఛాంపియన్‌షిప్, దేశంలో విస్తరిస్తున్న వినోద, ఏవీజీసీ – ఎక్స్ఆర్ (యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్, ఎక్స్‌టెండెడ్ రియాలిటీ) రంగాలకు అనుగుణంగా ఉంటుంది. ఇది కాస్ట్యూమ్ డిజైన్, ప్రదర్శన, పాత్ర అభినయంలో స్వీయ వ్యక్తీకరణ, కొత్తదనాన్ని ప్రోత్సహిస్తుంది.

# నిజాంపేట్‌లో ఘనంగా రంజాన్ వేడుకలు



**కుత్బుల్లాపూర్ మార్చ్ 31(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ రంజాన్ పండుగ సందర్భంగా నిజాంపేట్ ఈద్గా వేడుకలలో చైర్మన్ సయ్యద్ సలీమ్, అధ్యక్షులు ఖాన్, ఉపాధ్యక్షులు ఎండీ అంజద్ ఆహ్వానం మేరకు ప్రత్యక పార్థనలో పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి , కోలన్ జీవన్ రెడ్డి మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పవిత్రతకు, త్యాగానికి, మత సామరస్యానికి ప్రతీక రంజాన్

– ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి




**పరిగి, మార్చి 31 (ప్రజాజ్యోతి):** రంజాన్ పండుగను పురస్కరించుకుని పరిగి పట్టణ కేంద్రంలోని ఈద్గ వద్ద డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థన చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్రతకు, త్యాగానికి, మత సామరస్యానికి రంజాన్ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏయంసి చైర్మన్ భూమన్న గారి పరుశురాం రెడ్డి, వైస్ చైర్మన్ అయ్యూబ్ హుసైన్, కాంగ్రెస్ నాయకులు సర్వర్ హుసైన్, షబ్బీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు అత్యంత పవిత్రమైన పండుగ రంజాన్



**యాలాల్ మార్చి 31 ప్రజా జ్యోతి :** ముస్లింలకు అత్యంత పవిత్రమైన పండుగ రంజాన్ అని హాజీపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని హాజీపూర్ గ్రామంలో ఈద్గా వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక ప్రార్థనలో వారు పాల్గొని మాటాడుతూ... ముస్లింలు రంజాన్ మాసం మొత్తం సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు ఉపవాసం ఉండి రాత్రి సమయంలో ప్రత్యేక ప్రార్థనలు చేసి అల్లా కృపను పొందుతారన్నారు. పేదలకు సహాయం చేయడం ఈ రంజాన్ లో మనకు కనిపిస్తుందన్నారు. దాన ధర్మాలు చేస్తే అల్లా తమకు మరింత లాభాన్ని చేకూరుస్తాడని నమ్మకంతో దానధర్మాలు విరివిగా చేస్తూ ఉంటారన్నారు. ఈ రంజాన్ మాసంలో ముస్లింలు తమ సమయాన్ని కుటుంబ సభ్యులతో స్నేహితులతో గడుపుతూ ఖురాన్ పట్టిస్తూ తమ విలువైన సమయాన్ని సద్వినియోగం చేసుకుంటారని అన్నారు. రంజాన్ నెల ముగిసిన తరువాత ముస్లింలు ఈద్-ఉల్-ఫితర్ పండుగను జరుపుకుంటారన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

- పాత్లావత్ గట్ట్యా నాయక్ బహుజన్ ముక్తి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు



**పరిగి, మార్చి 31 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణము లో ముస్లిం మైనార్టీ సోదరులను కలిసి నియోజకవర్గ సోదరులందరికి శుభాకాంక్షలు తెలిపారు. అన్ని మతాలను సమానంగా చూసేదే భారత దేశం కులామతాలు లేకుండా అందరికి సమాన హక్కులు కలిపించింది భారత రాజ్యాంగం కాబట్టి అందరు సోదర భావం తో కలిసిమెలిసి ఉండాలని సుఖస్యాంతులతో ఆరోగ్యంగా ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవింద్ నాయక్, బీఎంపీ దోమ మండల అధ్యక్షులు రవీందర్ నాయక్, అంబేద్కర్ విజ్ఞాన వేదిక వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మంచనపల్లి శ్రీనివాస్, పరిగి డిప్యూట్ సదర్ మహమ్మద్ రఫి, మైనారిటీ నాయకులు ఉస్మాన్, బాలకృష్ణ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గం చెరువుముస్లింలకు అత్యంత పవిత్రమైన పండుగ రంజాన్




**మోమిన్ పెట్ మార్చి 31 ప్రజా జ్యోతి :** దుర్గం చెరువు ముస్లింలకు అత్యంత పవిత్రమైన పండుగ రంజాన్ అని మై ఫ్రెండ్ షరీఫ్ అన్నారు. సోమవారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని దుర్గం చెరువు గ్రామంలో ఈద్గా వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక ప్రార్థనలో వారు పాల్గొని మాట్లాడుతూ... ముస్లింలు రంజాన్ మాసం మొత్తం సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు ఉపవాసం ఉండి రాత్రి సమయంలో ప్రత్యేక ప్రార్థనలు చేసి అల్లా కృపను పొందుతారన్నారు. పేదలకు సహాయం చేయడం ఈ రంజాన్‌లో మనకు కనిపిస్తుం దన్నారు. దాన ధర్మాలు చేస్తే అల్లా తమకు మరింత లాభాన్ని చేకూరుస్తాడని నమ్మకంతో దానధర్మాలు విరివిగా చేస్తూ ఉంటారన్నారు. ఈ రంజాన్ మాసంలో ముస్లింలు తమ సమయాన్ని కుటుంబ సభ్యులతో స్నేహితులతో గడుపుతూ ఖురాన్ పట్టిస్తూ తమ విలువైన సమయాన్ని సద్వినియోగం చేసుకుంటారని అన్నారు. రంజాన్ నెల ముగిసిన తరువాత ముస్లింలు ఈద్-ఉల్-ఫితర్ పండుగను జరుపుకుంటారన్నారు.

# మైనార్టీ సోదరులు అన్ని పండుగలు ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని అవగాహన



**మార్చి 31 ప్రజా జ్యోతి :** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మైనార్టీ సోదరులు స్థానిక ఎస్సై అరవింద్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మోమిన్ పెట్ మండల పరిధిలోని అనీ గ్రామాల్లో రంజాన్ పండుగను ప్రశాంతంగా జరుపుకున్నందుకు మైనార్టీ సోదరుల తరఫున టిఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు సమద్ అఫ్సర్ రఫీ కాలేధ్‌లు సోమవారం స్థానిక ఎస్సై అరవింద్‌ను కలిసి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మైనార్టీ సోదరులు అన్ని పండుగలు ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని అవగాహన కల్పించిన సదస్సులతో మార్పు రావడం వల్ల శాంతియుతంగా సామరస్యంగా రంజాన్ పండుగను జరుపుకున్నందుకు మండలమైనార్టీ సోదరుల తరఫున శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఏడాది వచ్చే పండుగలను సామరస్యంగా జరుపుకొని శాంతియుతంగా ఉండాలని ఎస్సై అరవింద్ మైనార్టీ సోదరులకు సూచించారు.

# భక్తి అంటే ఇలా ఉండాలి

**పలువురి ప్రశంశలు అందుకుంటున్న విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ధర్మపురి (మార్చి 31)ప్రజా జ్యోతి : తను ఒక పోరాటం అనే బదులు ఒక యుద్ధమే చేసిందు. గతం కొన్ని సంవత్సరాల నుండి ప్రజలే దేవుళ్ళు అని నమ్ముకొని పట్టువదలని





విక్రమార్కుడిలా ధర్మపురి నియోజకవర్గం ప్రజలకు రెయింబవుళ్ళు అందుబాటులో ఉంటూ.. ప్రజల కోసం ఎన్నో నిరసనలు మరెన్నో ధర్నాలు, రాస్తారోకోలు చేసి ప్రజల మెప్పును పోంది ప్రజల చేత ధర్మపురి ఎమ్మెల్యే గా ఎన్నుకోబడి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ గా నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతి సమస్యకు సానుకూలంగా వ్యవహరించి సమస్య లకు పరిష్కారం చూపుతూ తనదైన శైలిలో ఓటరుల మన్నలను అందుకుంటున్నారు అడ్లూరి లక్ష్మణ్ కుమార్. ఉగాది సందర్భంగా ఆదివారం ఉదయం హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో పంచాంగ పఠనంలో పాల్గొన్నారు. తదుపరి తన నియోజకవర్గమైన ధర్మపురి పుణ్యక్షేత్రం లో నీ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో పంచాంగ పఠనం లో పాల్గొన్న ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ-విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని చూసి మునుపెన్నడూ లేని విధంగా ఎమ్మెల్యే అంటే ఇలా ఉండాలి అనే విదంగా ధర్మపురిలో పంచాంగ పటణం లో పట్టణవాసుల తో, భక్తులతో కూర్చొని భక్తిశ్రద్ధలతో పండితులు చెప్పిన పంచాంగం ను విని అక్కడ ఉన్న కళాకారులను సన్మానించినారు. వెనువెంటనే మరొక కార్యక్రమం పైన బయలు దేరడం చూసిన పట్టణ ప్రజలు భక్తులు వారి భక్తి మార్గాన్ని , వారి నియోజక వర్గం పైన వారికి ఉన్న మమకారం,బాధ్యత ను చూసి ముగ్ధులైనారు.

## ఉగాది సందర్భంగా లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఘనంగా పంచాంగ శ్రవణం

జగిత్యాల టౌన్,మార్చి 31, (ప్రజాజ్యోతి) జగిత్యాల పట్టణంలోని పురాణపేటలో గల శ్రీ శివపంచాయతీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆలయ ఉపాసకులు ఆరుట్ల పూర్ణచంద్రాచార్యుల ఆధ్వర్యంలో శ్రీ విశ్వవసు నామ తెలుగు నూతన





సంవత్సరమును పురస్కరించుకొని పురానిపేట ఆలయంలో ఉదయము స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం చేసి తదుపరి పూజారి కార్యక్రమాలు నిర్వహించి విచ్చేసినటువంటి భక్తులకు ఉగాది షడ్రుచులతో తయారుచేసిన ఉగాది పచ్చడిని, ప్రసాదంగా బూరెలను భక్తులందరికీ వితరణ చేశారు. అదేవిధంగా సాయంత్రము నాలుగు గంటలకు స్వామి వారి సన్నిధిలో ఆరుట్ల పూర్ణాచంద్రాచార్యులచే పంచాంగ శ్రవణ కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సేవకులు అలాగే ఆలయ కమిటీ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ బిల్లు పట్ల నిరసన

చొప్పదండి, మార్చి 30 ( ప్రజా జ్యోతి): కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న వక్ఫ్ సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని జామా మస్జిద్ అధ్యక్షుడు అభిద్ అలీ డిమాండ్



చేశారు. ముస్లిం పర్సనల్ లా బోర్డు సూచనలతో సోమవారం చొప్పదండి పట్టణంలోని పాత ఈద్గా వద్ద ప్రార్థనల అనంతరం వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిల్లుకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జి లతో శాంతియుత ప్రదర్శన నిర్వహించమని, ఈ కార్యక్రమంలో ఉలేమాలు, మత పెద్దలు, ముస్లిం సమాజానికి చెందిన వారు పాల్గొన్నారని తెలిపారు. సెక్యులర్ భావాలు కలిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమకు మద్దతు ఇస్తారని, పార్లమెంటు ఉభయసభల్లో కూడా కాంగ్రెస్ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేస్తుందని ఆశిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మత పెద్దలు పాల్గొన్నారు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

# ఎవరి పంచాంగం వారిది

రాజకీయ పార్టీలు ఉగాది పండుగను ఘనంగా నిర్వహించారు. తెలుగు సంవత్సరాదిని గొప్పగా ప్రారంభించాలని అనుకున్నారు. అందుకే అనుకూలంగా పంచాంగం చెప్పే వారిని మాత్రమే ఆహ్వానించారు. తమను ఏ పార్టీ ఆహ్వానిస్తే ఆ పార్టీకి తగ్గట్లుగా పంచాంగాన్ని అనుకూలంగా చెప్పడాన్ని ఆయన పండితులు కూడా ముందుగానే ప్రాక్టీస్ చేసి వస్తారు. ఈ ఏడాది కూడా అదే కనిపించింది.

చంద్రబాబుకు తిరుగులేదని మాడుగుల పంచాంగం

ఏపీలో చంద్రబాబు ఆరోసారి సీఎం అవుతారని మాడుగుల నాగఫణి శర్మ చెప్పుకొచ్చారు. చంద్రబాబుకు విజన్ ఉందని అందుకే అమరావతిని అభివృద్ధి చేస్తున్నారని చెప్పుకొచ్చారు. అదో విశ్వనగరం అవుతుందన్నారు. నిజానికి పంచాంగం ఏడాదికే ఉంటుంది. మాడుగల మాత్రం జ్యోతిష్యం చెప్పేశారు. ఆయన చెప్పిన మంచి మాటలకు టీడీపీ ఫ్యాన్స్ ఖుషీ అయిపోయారు.

రేవంత్ ప్రజారంజక పాలన అందిస్తారన్న సంతోష్ కుమార్ శాస్త్రి

ఇక తెలంగాణలో సీఎం రేవంత్ పాల్గొన్న పంచాంగంలో రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పాలకులు పోటీపడి పాలన సాగిస్తారని చెప్పారు. ఈ ఏడాది ప్రజలు మెచ్చే విధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలన సాగిస్తారని అన్నారు. ప్రజలకు నచ్చే విధంగా రేవంత్ రెడ్డి పరిపాలన ఉంటుందని పండితులు సంతోష్ కుమార్ శాస్త్రీ పంచాంగం చెప్పారు. ఆర్థిక భారం ఎక్కువగానే ఉంటుందని, ప్రజలకు





డబ్బు బాగానే సిద్ధిస్తుందన్నారు. రాష్ట్రానికి ఆదాయం రావడంలో కొన్ని ఇబ్బందులు ఉంటాయని, పొరుగు రాష్ట్రాలతో నీటి విషయంలో సమస్యలు వస్తాయనన్నారు. ప్రకృతి విపత్తులు వచ్చే చాన్స్ ఉందన్నారు.

రేవంత్ కు పదవీ గండం ఉందన్న బీఆర్ఎస్ పంచాంగం

రేవంత్ కు పదవీ గండం ఉందని బీఆర్ఎస్ కార్యాలయంలో పంచాయంగం రాజేశ్వర్ సిద్ధాంతి చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ పార్టీ పై మీడియా దుష్ప్రచారం చేసే అవకాశం ఉందని తెలిపారు. మీడియాతో మాట్లాడేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని సిద్ధాంతి సలహా ఇచ్చారు. వార్డు మెంబర్ నుంచి ఎమ్మెల్యే, ఎంపీ స్థాయి వరకు ఏ ఎన్నికలు జరిగినా బీఆర్ఎస్ పార్టీదే విజయమని పంచాంగంలో ఉందన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిది కన్యా రాశి కాబట్టి పదవీగండాలు



ఎక్కువయ్యే అవకాశం ఉందన్నారు.

ప్రజలు ఎన్నికల్లో తప్పు చేశారని వైసీపీ పంచాంగం

ఉగాది రోజు సెట్టింగులు వేసుకునే జగన్ ఈ సారి పదవి లేకపోవడంతో ఉగాది వేడుకల్లో పాల్గొనలేదు. అంబటి రాంబాబు నేతృత్వంలో పంచాంగం చెప్పించారు. పంచాంగ కర్త నారాయణమూర్తి జగన్ ను కృష్ణదేవరాయులు మాదిరి చరిత్రలో నిలిచిపోతారని కీర్తించారు. ఆయనకు భయం ఉండదన్నారు. విచిత్రం ఏమిటంటే ప్రజలు జగన్ ను ఓడించి తప్పు చేశారని చింతిస్తున్నారట. ఊరందరికి ఒక దారి అయితే వైసీపీ మరో దారి అన్నట్లుగా ఉంటుంది.

# ఘనంగా తాటిపెల్లి శ్రీ అప్పన్న స్వామి జాతర

జగిత్యాల అర్బన్,మార్చి 31,(ప్రజాజ్యోతి) జగిత్యాల జిల్లాలోని తాటి పెల్లి గ్రామంలో గుట్టపై తొమ్మిదవ శతాబ్దంలో వెలిసిన శ్రీ అప్పన్న



స్వామికి ఉగాది పర్వదిన సందర్భంగా ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు, ఈ శ్రీ అప్పన్న స్వామి తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లాలో తాటిపల్లి గ్రామంలో ఒకటే ఒకటిగా ఉండడం విశేషం. ఈ అప్పన్న స్వామి దేవాలయంలో ఉగాది రోజున జాతర మరియు పూజాది కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. జగిత్యాల నుంచి పది కిలోమీటర్ల పరిధిలో తాటి పెల్లి గ్రామం ఉంటుంది. ఈ అప్పన్న స్వామి భక్తులచే విశేష పూజలను 365 రోజులు అందుకుంటున్నారు తెలంగాణ రాష్ట్రంలో అరుదైన ఏకైక దేవాలయం అప్పన్న స్వామి ఆలయం,తాటిపల్లి గ్రామంలో దక్షిణ దిక్కున ఉన్న గుట్టపై 9,10 శతాబ్ద నాటి సాంప్రదాయ విగ్రహాలు కళ్లకు కట్టినట్టు కనిపిస్తుంటాయి. ఈ ఆలయము చుట్టూ ప్రక్కల ఆకుపచ్చని చెట్లు మనోహరమైన గుట్టలు తాటివనాలు దూరాన కనిపించే చెరువులు, చేనులు,వరి,పైరులు మొక్కజొన్న పంటలు మామిడి చెట్లు ఇక్కడ ప్రకృతి రమణీయతను కళ్ళకు కట్టినట్టు కనువిందు చేస్తాయి . ప్రతి సంవత్సరం ఉగాది రోజున గుట్టపై వెలిసిన అప్పన్న స్వామి వారికి ప్రత్యేక పూజలు అంగరంగ వైభవంగా పూజలు అందుకుంటాడు. ఈ ఆలయంలో నాటి నుంచి నేటి వరకు ఉగాది రోజున సాయంకాల వేలల యందు పంచాంగ శ్రవణము జరపడము ఆనవాయితీగా వస్తుంది. ఎప్పటిలాగే ఈ సంవత్సరం కూడా ఉగాది రోజున గ్రామ అర్చకులు ఏటూరి ఆంజనేయ చార్య ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణాన్ని భక్తులకు వివరించారు. ఈ ఆలయంలో మరొక ప్రత్యేక విశిష్టత ఉన్నది. ప్రతి ఉగాది రోజున స్వామివారి సన్నిధిలో చీమలకు చక్కెరను భూమిపై ఉంచి ప్రసాదంగా పెడుతుంటారు ఇది ఈ ఆలయం యొక్క ప్రత్యేక. దీనిని భక్తులు భక్తులు ప్రగాఢ విశ్వసంగా నమ్ముతుంటారు. ఈ ఉత్సవానికి జగిత్యాల పరిసర ప్రాంతంలో ఉన్న ప్రజలే కాకుండా ప్రక్క రాష్ట్రంలోని భక్తులు విచ్చేసి స్వామి వారి దర్శనాన్ని చేసుకొని వెళ్తుంటారు. ఈ అప్పన్న స్వామి కోరిన కోరికలు తీర్చుతాడని భక్తుల యొక్క ప్రగాడ నమ్మకం.

## ఘనంగా కొండ మైసమ్మ జాతర

ఫోటో 1- కోనరావుపేట కొండమైసమ్మ జాతరలో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కోనరావుపేట: మండలకేంద్రంలో కొండ మైసమ్మ జాతర ఉత్సవాలు. ఘనంగా జరిగాయి. గ్రామస్తుల ఆధ్వర్యంలో కొండ మైసమ్మకు ఉత్సవాల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, బీఆర్ఎస్



నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనర్సింహారావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, మాజీ జెడ్పీటీసీ గొట్టె రుక్మిణి, నాయకులు బైరగోని నందాగౌడ్, శంకర్ గౌడ్, మాజీ సర్పంచులు గోపు పర్శయ్య, మల్యాల దేవయ్య, సింగిల్ విండో చైర్మన్ బండ నర్సయ్య. సెస్ వైస్ చైర్మన్ తిరుపతి గ్రామస్తులు పాల్గొన్నారు.

.....

## చలివేంద్రం ప్రారంభం

ఫోటో2- మల్కపేటలో చలివేంద్రాన్ని ప్రారంబిస్తున్న నిర్వాహకులు

కోనరావుపేట: మండలం మల్కపేటలో శ్రీరాజరాజేశ్వర మినరల్



వాటర్ ప్లాంట్ నిర్వాహకులు బొల్లారం తిరుపతి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గ్రామస్తుల ఆధ్వర్యంలో సోమవారం ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో పయ్యావుల దేవదాస్, జవ్వాజి అంజయ్య, వేల్పుల తిరుపతి. ఇప్పపూల గణేష్, ఎక్కలేవి జలేంధర్,బుట్టం మల్లయ్య, పాకాల అంజయ్య, చారి, జవ్వాజి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఘనంగా రంజాన్ వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్**

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మార్చి 31 కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో రంజాన్ వేడుకల ను ఈదుగ వద్ద ముస్లిం సోదరులు



సోమవారం రోజున ఘనంగా నిర్వహించారు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వేణ సదయ్య వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి వైస్ చైర్మన్ రాజమల్లు శ్రీరాంపూర్ మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ సురేష్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడుఎండి రహీం ఖాన్ తదితరులు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు

## అనుమానస్పద స్థితిలో దూడలు మృత్యువాత

**-వరుస దాడులతో రోజుకో దూడ మృతి**

**-చిరుతనే అంటున్న రైతులు**

**-కన్నెత్తి చూడని పశు, అటవీశాఖ అధికారులు**

**-భయందోళన చెందుతున్న గ్రామస్తులు**

కోనరావుపేట: గ్రామశివారులో ఉన్న పశువుల పాకల వద్ద రోజుకో దూడ వరుసగా మృతువాత పడుతున్నాయి. దూడల వెనుకభాగంలో దాడి చేసి హతమొందించడంతో కుక్కలూ చంపుతున్నాయా, చిరుత చంపుతుందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకే విధంగా రాత్రి సమయాన దూడలు మృతిచెందడం, అక్కడే చంపిన జంతువు కాలిముద్రలు పెద్ద ఉండడంతో రైతులు అందోళన చెందుతున్నారు. ఈఘటన కోనరావుపేట మండలంలోని నిజామాబాద్ గ్రామంలో చోటుచేసుకోగా వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామశివారులో శ్రీగుడిపేట రామలింగేశ్వర స్వామి ఆలయం వైపు గ్రామానికి చెందిన పలువురి రైతుల పశువుల పాకలు ఉన్నాయి. ఎండకాలం కావడంతో రైతులు రాత్రి సమయాన మేత కోసం పశువులను బయటనే కట్టివేసి ఉంచుతున్నారు. రైతులు సాయంత్రం వేళలలో పాడిగేదేల పాలుపితికి దూడలను కట్టివేసి ఇంటికి వస్తున్నారు. తెల్లవారుజామున వెళ్లే సరికి దూడలు మృతిచెంది ఉంటున్నాయి. ఇలా ఈనెల 29న లంబ పుట్టయ్య అనే రైతుకు చెందిన దూడ శరీరం వెనుక భాగంలో దాడి చేయడంతో కట్టివేసిన దూడ అక్కడే మృతిచెందింది. అదే తీరుగా సోమవారం



తాళ్లపల్లి అరవింద్ అనే యువరైతుకు చెందిన దూడను వెనుకభాగంలో దాడి చేసి హతమార్చింది. దీంతో సదరు రైతు దూడ మృతిచెందిన వద్ద పెద్దపెద్దగా కాలిముద్రలు ఉన్నట్లు తెలిపారు. దీంతో సదరు రైతులు సుమారు రూ. 20వేల విలువగల దూడలు దాడిలో నష్టపోయినట్లు పేర్కొన్నారు. ఇక ఈఘటనలు వరుసగా రాత్రి సమయంలో జరగతుండడంతో దూడలు ఎలా మృతిచెందుతున్నాయో రైతులకు పాలుపోవడంలేదు. ఈక్రమంలో గంగిరెద్దుల కాలనీవాసుల కుక్కలు చంపుతున్నాయా, చిరుత చంపివేస్తుందా అని రైతులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడ ఇదే శివారులో ఈర్ల మొండయ్య అనే రైతుకు చెందిన రెండు దూడలు మృతిచెందినట్లు రైతులు తెలిపారు. ఇదంతా జరుగుతున్న అటవీ శాఖ అధికారులు, పశువైద్యాధికారులు కన్నెత్తి కూడా చూడడంలేదని రైతులు వాపోతున్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి మృతిచెందిన దూడలకు నష్టపరిహారం అందించేలా చూడలని కోరడంతో పాటు పశువులను రక్షించేందుకు తగు చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు. నష్టపరిహారం అందించాలి

-తాళ్లపల్లి అరవింద్, యువరైతు, నిజామాబాద్(కోనరావుపేట)

గ్రామశివారులో ఉన్న మూలవాగు ప్రాంతంలో రామలింగేశ్వర స్వామి ఆలయం ముందు వైపు పశువుల పాక వద్ద పాడిగేదేలను రోజుమాదిరిగానే కట్టివేసి ఉంచాను. ఆదివారం రాత్రి సమయాన కూడ గేదేలను మేత కోసం చెట్టుకు కట్టివేసి ఇంటికి వచ్చాను. సోమవారం ఉదయం హనుమాన్ దీక్ష పరుడు దూడ మృతిచెందినట్లు సమాచారం అందించాడు. వెంటనే అక్కడి వెళ్లి చూశాను. దూడ మృతిచెంది ఉండగా పక్కనే పెద్ద పెద్ద కాలిముద్రలు ఉన్నాయి. దీంతో సుమారు రూ. 10వేల విలువ గల దూడను నష్టపోయాను. ఇలాగే మా గ్రామంలో వరుస దూడలపై వరుస దాడులు జరుగుతున్నాయి. కానీ అధికారులు పట్టించుకోవడం లేదు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి చనిపోయిన దూడలకు నష్టపరిహారం అందించాలి.

## కరెంటు షాక్ తో మరణించిన హెూంగార్డు కుటుంబానికి ప్రభుత్వం ద్వారా 5 లక్షల ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్,మార్చి 31, (ప్రజాజ్యోతి)

జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్న తోగిటి రాధ ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తో మరణించగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన 50 వేల చెక్కును,



4 లక్షల 50 వేల బాండ్ ను వారి కూతుర్లు రజిత, రజనీకి పార్టీ కార్యాలయం మోతే రోడ్డు లో అందజేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,గోలి శ్రీనివాస్,ఏడీఈ జవహర్ నాయక్, టౌన్ ఏఈలు సతీష్ ,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పర్వదిన సందర్భంగా మజ్జిగ పంపిణీ

చొప్పదండి, మార్చి 31 ( ప్రజా జ్యోతి): చొప్పదండి ఈద్గా మైదానం వద్ద రంజాన్ ప్రార్థనలకు వచ్చిన ముస్లిం సోదరులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం చేయూత వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వహించింది. తద్వారా మత సామరస్యతకు ప్రతీకగా నిలిచారు. రంజాన్ సందర్భంగా ఈద్గాలో ప్రముఖులను కలిసి అలై బలై చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిట్ట కుమార్, మహమ్మద్ చాంద్



పాషా, ఎలిగేటి చంద్రశేఖర్, చిట్యాల శ్రీకాంత్, రామగిరి శివకృష్ణ, పిట్టల మహేష్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన ఉత్సవ కమిటీ

చొప్పదండి, మార్చి 31 ( ప్రజా జ్యోతి): దుర్గామాత ఆలయం, సమ్మక్క సారలమ్మ గద్దెలవద్ద బోరు, మోటార్ సాంక్షన్ చేసి సోమవారం బోరు వేయించడం పట్ల ఉత్సవ కమిటీ కార్యనిర్వాహకులు చీకట్ల లచ్చయ్య ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు కృతజ్ఞతలు



తెలిపారు. భక్తుల సౌకర్యార్థం సమస్య దృష్టికి తీసుకుపోగానే వెంటనే స్పందించిన ఎమ్మెల్యేకు, స్థానిక కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## రికార్డ్ స్థాయిలో బొగ్గు రవాణా

**- ఉద్యోగులకు జీఎం నరేంద్ర. సుధాకర్ రావు అభినందనలు**

రామగిరి, మార్చి 31 (ప్రజాజ్యోతి) :

రామగుండం-3 ఏరియా సి.హెచ్.పి 2024-25 ఆర్థిక సంవత్సరంలో అద్భుతమైన ప్రదర్శన కనబరిచింది. ఉగాది రోజైన మార్చి 30, 2025న, ఒక్క రోజులోనే 30,839 టన్నుల బొగ్గును రైలు మార్గంలో ఎన్.టి.పి.సి. కీ రవాణా చేసి రికార్డ్ స్థాయిలో నిలిచింది. అదనంగా, రోడ్డు మార్గంలో 200 టన్నుల బొగ్గును రవాణా చేయడంతో, మొత్తం రవాణా చేసిన బొగ్గు పరిమాణం 31,039 టన్నులకు చేరింది. ఈ విశేష విజయాన్ని సాధించిన సి.హెచ్.పి. అధికారులను, ఉద్యోగులను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ రికార్డు ఉగాది రోజున నమోదుకావడం ప్రత్యేకమైనదని, భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో ఉద్యోగులు సమష్టిగా శ్రమించి, నిర్దేశిత లక్ష్యాలను భద్రతతో చేరుకోవాలని ఆకాంక్షించారు.



## చలివేంద్రాన్ని ప్రారంభించిన సీఐ కిరణ్

సత్తుపల్లి మార్చి31 ప్రజా జ్యోతి:
పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో సాయి మణికంఠ గణపతి నవరాత్రి కమిటీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని పట్టణ సీఐ టీ కిరణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండుతున్న ఎండల దృష్ట్యా పాదాచార్లకు, వాహనదారులకు వేసవికాలంలో డిహైడ్రేషన్ అవకుండా కమిటీ




సభ్యులు ఇలాంటి చలివేంద్రాలు ఏర్పాటు చేసే నిర్ణయాలు తీసుకొని,సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు. దీనివలన రహదారుల వెంట నడిచే వాళ్లకు ఎంతగానో ఉపయోగపడుతుందని, ఎందరికో దాహం తీర్చిన వారు అవుతారని కమిటీ సభ్యులందరికీ అభినందనలు తెలియజేసి, ముందు ముందు కూడా ఇంకా మంచి మంచి కార్యక్రమాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## తుమ్మలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన చల్లగుండ్లచలసాని

సత్తుపల్లి మార్చి31 ప్రజా జ్యోతి:
తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు వారి స్వగృహంలో ఉగాది పర్వదిన సందర్భంగా పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్



నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, మిస్ట్ కళాశాల అధినేత చలసాని సాంబశివరావులు దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలో మంత్రి స్వగృహంలో వారు మర్యాదపూర్వకంగా కలిసి ఆదివారం ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర-



విజయలక్ష్మీలు మెంతుల అశ్వినీ-సంతోష్ దంపతులకు తమ ఆశీస్సులు అందజేశారు.ఎంపీ రవిచంద్ర చెల్లెలు-బావ సంగిశెట్టి పద్మ-రాంమూర్తిల కూతురు అశ్వినీ శ్రీమంతం వేడుక సోమవారం మధ్యాహ్నం ఖమ్మం బైపాస్ రోడ్డులోని ఉషా హరి కన్వెన్షన్ హాలులో ఘనంగా జరిగింది.ఈ వేడుకకు వద్దిరాజు రవిచంద్ర తన సతీమణి విజయలక్ష్మీ,చిన్నమ్మ కమలమ్మ, తమ్ముడు-మరదలు వద్దిరాజు వెంకటేశ్వర్లు-ఉమా మహేశ్వరి, వదినె వద్దిరాజు ఇందిర,అన్న కుమారుడు వద్దిరాజు నాగరాజు,చెల్లెలు-బావ శీలం లక్ష్మీ- సత్యనారాయణ,బంధుమిత్రులతో కలిసి హాజరై అశ్వినికి నూతన వస్త్రాలు,పండ్లు ఫలాలు అందజేసి అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర వెంట సన్నిహితులు తోట రామారావు, తోట వీరభద్రం,రాపర్తి రాజా తదితరులు ఉన్నారు.

## ఎంపీ వద్దిరాజు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
రంజాన్ పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ముస్లిం సమాజానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ పండుగ సందర్భంగా ఎంపీ రవిచంద్ర సోమవారం ఖమ్మంలో పలువురు ప్రముఖుల నివాసాలను సందర్శించి శుభాకాంక్షలు చెప్పారు.ఎంపీ రవిచంద్ర ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ ఖమర్ ఇంటికి వెళ్లి ఆయన్ను, బంధుమిత్రులను ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ చెప్పి షీర్ కుర్మా స్వీకరించారు.అలాగే, ఎంపీ వద్దిరాజు సన్నిహిత మిత్రులు అసద్,ఖమ్మం నగర పాలక సంస్థలో బీఆర్ఎస్ పక్ష నాయకుడు మక్బూల్,కార్పోరేటర్ శౌఖత్ అలీ,మాజీ కార్పోరేటర్ నజీమొద్దీన్, రసూల్,తన వద్ద పనిచేసే ఇస్మాయిల్ తదితరుల నివాసాలను సందర్శించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు,షీర్ కుర్మా స్వీకరించారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు వెంట బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తోట రామారావు,శీలంశెట్టి వీరభద్రం, తోట వీరభద్రం, అనుచరులు రాపర్తి రాజా,సుంకర చిరంజీవి,నానబాల హరీష్, బోయిన కార్తీక్,భానుప్రతాప్,గుమ్మడెల్లి హరీష్, అరుణ్ నాయక్ తదితరులు ఉన్నారు.



# ఘనంగా రంజాన్ వేడుకలు

### రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మట్టా, తుమ్మల యుగంధర్

సత్తుపల్లి మార్చి31 ప్రజా జ్యోతి:
ముస్లింలకు అతి పవిత్రమైన పండుగ రంజాన్ పర్వదిన సందర్భంగా





పట్టణంలోని ముస్లిం సోదరులందరూ ఈద్గా దగ్గర సోమవారం ఉదయం నమాజ్ లో పాల్గొన్నారు. సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ నమాజ్ లో పాల్గొని ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇన్ని రోజులు ఉపవాస దీక్షలు చేసి,ఎంతో నిష్టగా ఉండి,ఈరోజు వాళ్ళ ప్రఖ్యాత పండగ అయిన రంజాన్ పండుగ జరుపుకోవడం ఎంతో ఆనందకరమని, ఈ ఉపవాసం వలన ముస్లింలకు ప్రేమ, ఆప్యాయత,పట్టుదల పెరుగుతాయని అన్నారు. త్వరలోనే ముస్లింలకు షాది ఖానా ప్రారంభోత్సవాలు కల్లూరు లోను,సత్తుపల్లి లోను జరుగుతాయని తెలియజేశారు. అందరికీ అండగా ఉన్నామని ఏ సమస్య ఉన్న కచ్చితంగా పరిష్కరించి తీసుకెళ్లేందుకు మట్టా కుటుంబం సిద్ధంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ దోమ ఆనంద్ బాబు,చల్లగుండ్ల నరసింహారావు, గాదె చెన్నారావు, ముస్లిం మత పెద్దలు,ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అలరించిన శతక పద్య అవధానం

సత్తుపల్లి మార్చి31 ప్రజా జ్యోతి:
ఉగాది పర్వదినసందర్భంగా ఆదివారం రాత్రి సత్తుపల్లి శ్రీ గాయత్రి శ్రీ లలితా సమేత జ్ఞాన సరస్వతి ఆలయంలో నిర్వహించిన కవి సమ్మేళనం, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులువంశీ,పోతురాజుల వేమన శతక అవధానం ఆహూతులను అలరింపచేసాయి.ఆలయ నిర్వాహక కమిటీ ఆధ్వర్యంలో పి.వి.రమణమూర్తి పర్యవేక్షణలో జరిగిన కవి సమ్మేళనంలో పలువురు కవులు సామాజిక అంశాలు నేపథ్యంగాకవితలు,గేయాలు,పద్య రచనలను ఆలపించారు. సమాజంలో పెరుగుతున్న అశాంతి,హింస,చిన్నారులపై హత్యాచారాలు,పర్యావరణం, సాంస్కృతి సంప్రదాయాలు, వర్తమాన రాజకీయాలు తదితర అంశాలపై రాసిన కవితలు ఆహూతులను ఆలోచింపచేసాయి.కవి సమ్మేళనంలో చిమ్మపూడి కళ్యాణశర్మ,పి.వి.యస్.మల్లికార్జున రావు, ఆర్వీ.రమణమూర్తి, సత్య సాయిరాం,ఎన్.సి.హెచ్.శేషాచార్యులు,సోమరాజు శివరామ్ ప్రసాద్ (రామప్ప),మాదిరాజు మాలతి,అయ్యదేవర శేషగిరిరావు,బి.గీతాకుమారి, రమణారావు, మధుసూదన రాజు తదితరులు తమ కవితా పఠనం చేసారు.కవి సమ్మేళనం అనంతరం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థులు ఆవుల పోతురాజు, కడమంచి వంశీ వేమన శతకం పై అష్టావధానం చేసి ఆహూతుల ప్రశంసలు అందుకున్నారు.ఎనిమిది అంశాలలో పృచ్ఛకులు అడిగిన సమస్యలకు శతక పద్యాల ఆధారంగా సమాధానాలు చెప్పి మెప్పించారు. ఉపాధ్యాయినులు రమాదేవి, రజనీదేవిల ఆధ్వర్యంలో ఈ అవధాన ప్రదర్శన



జరిగింది. కవులను,శతక పద్య అవధానులను శాలువాలతో సత్కరించారు.చివరగా బూర్గుల రవిశాస్త్రి విశ్వావసు ఉగాది పర్వదిన సందర్భంగా పంచాంగం శ్రవణం చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు కోడిమెల అప్పారావు, ఎస్.ఎల్,నరసింహారావు, మాదిరాజు పుల్లారావు,శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) కృతజ్ఞతలు

### జర్నలిస్టుల రైల్వే పాస్ అంశాన్ని పార్లమెంట్లో లేవనెత్తినందుకు ధన్యవాదాలు తెలిపిన ఖమ్మం జిల్లా కమిటీ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
గత కొన్ని సంవత్సరాలుగా రైల్వే పాస్ లేక జర్నలిస్టులు ఇబ్బంది పడుతున్నారని, జర్నలిస్టుల రైల్వే పాస్ పై రాజ్యసభలో ప్రస్తావించి రైల్వే



పాస్ ఇప్పించే లాగా కృషి చేయాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ను ఖమ్మం జిల్లా టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) కమిటీ చేసిన విజ్ఞప్తి మేరకు వద్దిరాజు రవిచంద్ర రాజ్యసభలో జర్నలిస్టుల రైల్వే పాస్ పై ప్రస్తావించి జర్నలిస్టు పక్షాన గొంతు ఎత్తినందుకు ఖమ్మం జిల్లా టీజేఎఫ్ కమిటీ కృతజ్ఞతలు తెలిపింది. 2018 నుండి రైల్వే పాస్ లోని 50% రాయితీని రద్దు చేసిందని, తిరిగి కొనసాగించే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి టీవీఎస్ చక్రవర్తి తదితర జిల్లా కమిటీ సభ్యులు ప్రెస్ క్లబ్ కమిటీ, నగర కమిటీ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

# సైలో బంకర్ వల్ల జీవనం అస్తవ్యస్తం

### పెండింగ్లో ఉన్న నష్టపరిహారాన్ని వెంటనే చెల్లించాలి

### వైద్య శిబిరాలు ఏర్పాటు చేయించాలి

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రికి గిరిజన సమస్యలపై వినతి పత్రం

### ఆదివాసి గిరిజన సేవా సమితి అధ్యక్షుడు కొమరం చిట్టిబాబు డిమాండ్

టేకులపల్లి,మార్చి 31, ప్రజాజ్యోతి:
టేకులపల్లి మండలం గంగారం రెవెన్యూ గ్రామాల్లో కిష్టారం గ్రామ సమీపంలో సింగరేణి సంస్థ ఏర్పాటు చేసిన సైలో బంకర్ కారణంగా ఆదివాసి గిరిజన గ్రామమైన కిష్టారం ప్రజలు, వ్యవసాయ ఆధారితమైన ఆవులు, మేకలు సైలో బంకర్ వల్ల వాయు కలుషితమై తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు ఆదివాసీ గిరిజన శివ మానసత సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కొమరం చిట్టిబాబు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోయగూడెం ఓసీ వల్ల నష్టపోయిన వారికీ ఉద్యోగాలు, నష్టపరిహారం అధించాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రజలకు జీవన విధానానికి వ్యవసాయ పశు సంపదకు పరిసర గ్రామాల్లో పర్యావరణం కలుషితమై పశువులు మృత్యువు వాత పడ్డుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీలకు లంగ్స్ ప్రాబ్లమ్స్ ఉన్నాయని



ప్రత్యేక వైద్య బృందాలు ఏర్పాటు చేసి వారి ఆరోగ్య పరిస్థితులపై వైద్య పరీక్షలు చేయాలని కోరారు. సైలో బంకర్ ఏర్పాటు చేసిన సుమారు 20 కిలోమీటర్ల వ్యవధిలో ప్రభుత్వం వెంటనే సూపర్ న్యూమర్ కమిటీలు వేసి వీరి జీవన విధానంపై అధ్యయనం చేయాలని ఆదివాసీలకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఆదివాసీల వద్ద నుంచి సింగరేణి సంస్థ తీసుకున్న భూములకు న్యాయపరమైన ప్యాకేజీలు ఇవ్వాలని ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న ప్యాకేజీలపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, చట్టపరంగా వారికి రావాల్సిన ప్యాకేజీలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వానికి వినతిపత్రం అందజేశారు. సింగరేణి ఎఫెక్ట్ గ్రామాల్లో యువతకు అదే సంస్థలో ఉపాధి కల్పించాలని, స్థానిక యువత ఉపాధి లేక వేరే ప్రాంతాలకు వలస వెళ్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయంపై ఉప ముఖ్యమంత్రి వెంటనే స్పందించి సింగరేణి మేనేజింగ్ డైరెక్టర్ వెళ్లి అక్కడి పరిస్థితులను పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. డిప్యూటీ సీఎం స్పందనకు వారు హర్షం వ్యక్తం చేశారు.

# పేద పిల్లలకు వస్త్రాల పంపిణీ

ఇల్లందు, మార్చి 31, ప్రజాజ్యోతి :
విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకొని వాసవి క్లబ్, ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక స్టేషన్ బస్తిలోని సాయిబాబా మందిరం వద్ద పేద పిల్లలకు వస్త్రాలను పంపిణీ చేశారు. ఉగాది పండుగకు ఒక బృహత్తరమైన కార్యక్రమానికి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ పిలుపు మేరకు వాసవి క్లబ్, ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో 30 మంది పేద పిల్లలకు వస్త్రాలను పంపిణీ చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు బోనగిరి రవికిరణ్, ప్రధాన కార్యదర్శి సత్యేంద్ర కుమార్, కోశాధికారి తీర్థాల నాగరాజు, ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు పొద్దుటూరి నాగేశ్వరరావు, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ అర్వపల్లి రాధాకృష్ణ, వాసవి క్లబ్ జోన్ ఛైర్మన్ పుల్లూరు సతీష్ కుమార్, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్స్ యెలుగురి మధుబాబు, సైఫా రాజశేఖర్, ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, జిల్లా లీగల్ అడ్వైజర్ తాటిపల్లి సుబ్బారావు, మండల యువజన అధ్యక్షుడు అను, వాసవి క్లబ్ గౌరవ సలహాదారులు కటకం సత్యనారాయణ, గౌరిశెట్టి కృష్ణ, కటకం సుమన్ తదితరులు పాల్గొన్నారు.





## మరోసారి మానవత్వం చాటుకున్న పల్లా కిరణ్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:
పల్లా కిరణ్ తల్లి ప్రథమ వర్ధంతి సంవత్సరికం సందర్భంగా నగరంలోని







అన్ని వర్గాల నిరుపేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.స్థానిక ఖమ్మం ప్రముఖ సమాజ సేవకుడు పల్లా కిరణ్ తల్లి సంవత్సరికం ప్రథమ వర్ధంతి సందర్భంగా తల్లి జ్ఞాపకార్థం కుల మతాల కు అతీతంగా అన్ని వర్గాల సుమారు 300 మంది నిరుపేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గత 20 సంవత్సరాలుగా నిజమైన ప్రజా నాయకులు, బడుగు బలహీన వర్గాల పెన్నిధి, కీర్తిశేషులు పల్లా జాన్ రాములు అడుగుజాడల్లో నడుస్తూ పల్లా కిరణ్ చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలను నెమరు వేసుకొని మహిళలు పల్లా కిరణ్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో పూజలు చేసిన ఎమ్మెల్యేకోరం

టేకులపల్లి,మార్చి 31, ప్రజాజ్యోతి:
టేకులపల్లి మండలం బేతంపూడి గ్రామ సమీపంలోని ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో



ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే కోరం కనకయ్య పూజలు నిర్వహించారు. ఏటా ఉగాది రోజున దేవాలయంలో జాతర ఉత్సవాలు నిర్వహిస్తారు. పూజా కార్యక్రమంలో పాల్గొని పూజారులతో ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఈది గణేష్, బండారు నర్సింహారావు, అనిల్, రాంబాబు, చిన్న వెంకటేశ్వర్లు, పెద్ద వెంకటేశ్వర్లు, సామినేని సాయి, సామినేని సతీష్, దొండ నర్సింహారావు, రేఖ శివాజీ, లవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గాలో ముస్లిమ్ లకు శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు

ఇల్లందు, మార్చి 31, ప్రజాజ్యోతి :
రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం ఈద్గా వద్ద నమాజ్ చేసిన ముస్లిమ్ లకు ఎమ్మెల్యే కోరం






కనకయ్య, మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ మడత వెంకట్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ధమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నేతలు మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, మండల రాము, మాజీ ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిమ్ లు రంజాన్ పండుగను కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు.

## మొరాయించిన ట్రాన్స్ఫర్మర్, ఎండి పోతున్న పంటలు

పాల్వంచ, మార్చి 31, ప్రజా జ్యోతి :



పాల్వంచ మండలం, ఇల్లందులపాడు తండా గ్రామపంచాయతీ లో కాలిపోయిన ట్రాన్స్ఫర్మర్ తో అవస్థలు పడుతున్న ప్రజలు, రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇంట్లో నీళ్లు లేక పంటకు నీళ్లు లేక, వరి రెండో పంట వేసి పంట చేతికి వచ్చే సమయానికి ట్రాన్స్ఫర్మర్ మొరైంపు , గత 3 రోజుల నుంచి ట్రాన్స్ఫర్మర్ కాలిపోవడం తో పంటకు, నీళ్లు లేక సుమారు 30 ఎకరాలు వరి పంట ఎండిపోతునావైనం. సంబంధిత అధికారులు స్పందించి, ట్రాన్స్ఫర్మర్ మారమ్మత్తు చేపించి, రైతులను పంట కాలిపోకుంట, పంట నీళ్లు అందేలా సకాలంలో ట్రాన్స్ఫర్మర్ మరమ్మత్తు చేయించి మమ్మల్ని ఆదుకోగలరనీ రైతులు కోరుతున్నారు.



## మత సామరస్యాన్ని, ఆధ్యాత్మికతను చాటే పవిత్ర పండుగ రంజాన్

పాల్వంచ, మార్చి 31,ప్రజా జ్యోతి : పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరా కాలనీ వద్ద గల ఈద్గాలో ప్రార్ధనలు జరిగాయి. ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకునే రంజాన్ పండుగ సందర్భంగా, అనంతరం ఈద్గా ఎదుట ముస్లిం సోదరులు రంజాన్ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు. మత సామరస్యాన్ని, ఆధ్యాత్మికతను చాటి చెప్పే పవిత్రమైన పండుగ



రంజాన్. ఈ సందర్భంగా మాట్లాడుతూ కులమతలకతీతంగా ముస్లిం సోదరులు రంజాన్ పండుగను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటున్నారన్నారు. రంజాన్ పండుగ అందరిలో స్నేహభావాన్నీ పెంపొందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చెర్మన్ కొత్వల,మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోందం వెంకన్న, ల్డిమ్ కోఆర్డినేటర్ బద్ది కిషోర్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు స్వర్క ఆచార్యులు, బాలినేని నాగేశ్వరరావు, కాపర్తి వెంకటాచారి, స్క చాంద్ పాషా, వాసుమల్ల సుందర్ రావు, దారా చిరంజీవి, బాషా, కాపా శ్రీను, పాకలపాటి రోశయ్య చౌదరి, డిష్ నాగేశ్వరరావు, సాంబయ్య, షఫి, సందు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు

అన్నపురెడ్డిపల్లి, మర్చి 31, ప్రజా జ్యోతి : పవిత్ర రంజాన్ పర్వదినాన్ని అన్నపురెడ్డిపల్లి మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా సోమవారం ఈద్గాల



వద్దకు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు చేరుకుని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఒకరి కొకరు ఆలింగం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ప్రేమ, సోదర భావం, శాంతికి చిహ్నామే రంజాన్ పర్వదినమన్నారు. ప్రతి ఏడాది హిందూ, ముస్లిం సోదరులు కలిసి ఈద్గాల వద్ద రంజాన్ పర్వదినాన్ని జరుపుకొని మతసామరస్యాన్ని చాటుకోవడం స్ఫూర్తిదాయకమన్నారు. గడిచిన 30 రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు ఉండి అల్లా అనుగ్రహం పొందుతారని తెలిపారు. ఆ అల్లా చల్లని దీవెనలతో ఈ ఏడాది చక్కగా వర్షాలు కురిసి, పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. మసీదు వద్ద పోలీసులు ముస్లింల మత ప్రార్ధనలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ముస్లిం సోదరులు వారి కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరమైన,ఆధ్యాత్మిక వాతావరణంలో రంజాన్ వేడుకలను జరుపుకున్నారు.

## ఆత్మీయత,మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్

నాంపల్లి,మార్చి,31(ప్రజా జ్యోతి): ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ నిలుస్తోందని నాంపల్లి మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మొగుళ్ళ శోభన్ బాబు



పేర్కొన్నారు. పవిత్రమైన రంజాన్ వేడుకలు పురస్కరించుకొని సోమవారం మండలంలో మసీదు వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అల్లా దీవెనలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. పవిత్రమైన రంజాన్ మాసంలో చిన్న పిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు ఎంతో భక్తిశ్రద్ధలతో, కఠినమైన ఉపవాస దీక్షలు చేపట్టడం గొప్ప విషయం అన్నారు. రంజాన్ పండుగ కులమతాలకతీతంగా సోదర భావంతో చేసుకునే పెద్ద పండుగ అన్నారు.ఈ సందర్భంగా ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అల్లా చూపిన శాంతి, కరుణ, దయ, సేవా మార్గంలో నడుచుకోవాలన్నారు.రంజాన్ పర్వదినం విశిష్ఠతను, అల్లా గొప్పతనాన్ని, ఖురాన్ పవిత్రత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్కె సోహెల్, దస్తగిరి, ఖైరత్ జానీ, టిప్పు, మాజీ ఉప సర్పంచ్ అశ్రాఫ్ చాంద్, గౌస్ , ఎండి. సర్వద్దిన్, ఖాదర్, రహీం, అక్బర్, పెద్దలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో బీజేపీ గెలవాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

హామీలు ఇచ్చి నెరవేర్చలేదని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చలేక చేతులెత్తేసిందని ఆయన మండిపడ్డారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ రాకుండా ఈ రెండు పార్టీలపై పోరాటం చేయాలని ఆయన బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బీజేపీ బలపడాలని, రాష్ట్ర సమస్యలపై పోరాడాలని, అధికారంలోకి రావాలని ప్రజలు చూస్తున్నారు అని కిషన్ రెడ్డి అన్నారు.

# వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం

భద్రాచలం టౌన్, మార్చి 31, ప్రజాజ్యోతి : నియంతలాగా వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డి అక్రమ అరెస్టులు చేస్తే ఊరుకునేది లేదని,వేలం వేస్తున్న అహంకారాన్ని ప్రదర్శించిందని ప్రచారం చేసిన రేవంత్ రెడ్డి ఇప్పుడు అంతకంటే ఎక్కువగా తెలంగాణ రాష్ట్రంలో నిర్భందాన్ని , అహంకారన్ని లేకుండా చెరిపివేయాలే పేరుతో జీవవైవిద్యాన్ని దెబ్బతీసేందుకు, మొక్కలను తొలగించటం కోసం జేసీబీలను బుల్డోజర్లను తీసుకుని వచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు బలగాలను దింపి, బారీగేట్లను ఏర్పాటు చేయటంతో విద్యార్థులు తమ భూములను కాపాడుకోవటం కోసం ఆందోళన చేస్తున్న వారిని అరెస్టు చేసి సుమారు 60 మందికి





భూములలో జేసీబీలను, బుల్డోజర్లను వెనక్కి పంపాలి అని,విద్యార్థుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపులో భాగంగా భద్రాచలం పట్టణ కేంద్రంలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ప్రగతిశీల ప్రజాస్వామ్యం విద్యార్థి సమైక్య (పిడిఎస్యు) ఆధ్వర్యంలో రవీందర్, రామ్ చరణ్ అధ్యక్షతన సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, పిడిఎస్యు రాష్ట్ర నాయకులు శివ ప్రశాంత్, భూపేందర్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని గత ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని లేకుండా చేసిందని, నియంతృత్వాన్ని, ప్రదర్శిస్తున్నారు. దానిలో భాగంగానే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూములని కార్పొరేట్ సంస్థలకు వేలం వేయాలనే నిర్ణయాన్ని తీసుకున్నారని అన్నారు .ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ గత పది రోజులుగా విద్యార్థులు ఆందోళనలు చేస్తున్న విద్యార్థుల పట్ల అలాగే యూనివర్సిటీ భూములు తీసుకోవద్దని డిమాండ్ చేస్తున్న సమాజం పట్ల అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు అత్యంత దురుత్సాహకరమైన రీతిలో వ్యవహరించి వాఖ్యలు చేశారు అని అన్నారు. ఆ నాలుగు వందల ఎకరాలలో ఏమీ లేదని నిరూపించుకోవటం కోసం అక్కడున్న ఫారెస్టును తొలగించి భూములన్నింటినీ హద్దులు పైగా రాయ్దుర్గ్, మాధాపూర్, గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లకు తరలించారు. వారితో పాటు మరో 200 మందిని అరెస్టు చేసే ప్రయత్నం చేసారని, ఇది అత్యంత అవమానకరమైన ఘటన. ప్రజాస్వామ్యాన్ని కాపాడుతామని ఎవరైనా వచ్చి ముఖ్యమంత్రిని కలసి సమస్యలు చెప్పుకోవచ్చని అసెంబ్లీలో ప్రకటించిన రేవంత్ రెడ్డి ఈ రోజు విద్యార్థులని చూడకుండా అమ్మాయిలని చూడకుండా, జుట్టు పట్టి మరి, గాయాలు చేసి, లాక్కుని పోయి, నిర్బందాన్ని ప్రయోగిసూ పోలీసులు పిడిగుద్దులు గుద్దుతూ వ్యాన్లలో ఎత్తేవేస్తూ అరెస్టు చేయటాన్ని ఎస్ఎఫ్ఐ, పి డి ఎస్ యు భద్రాచలం డివిజన్ కమిటీ తీవ్రంగా ఖండించారు. ఈ చర్యలు చేయటమంటేనే ప్రజాస్వామ్యం లేకుండా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నట్లు అనిపిస్తుంది అన్నారు. తక్షణమే ఈ చర్యలను రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి. యూనివర్సిటీలో దింపిన పోలీస్ బలగాలను వెనక్కి పిలిపించి,జేసీబీ, బుల్డోజర్లను అక్కడి నుండి ఖాళీ చేయించాలని, హెచ్సీయూకు చెందిన భూముల వేలాన్ని అపాలని ఎస్ఎఫ్ఐ, పి డి ఎస్ యు కోరుకుంటున్నాను వ్యక్తం చేశారు . అలాగే ఈ రోజు భద్రాచలం పట్టణంలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులను అరెస్టు చేయటాన్ని నిరసిస్తూ , రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయడం చేశారు. వేలం వేసిన భూముల సర్కులర్ను తక్షణమే వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో విద్యార్థుల తరపున ముఖ్యమంత్రి ఇంటిని కూడా ముట్టడిస్తామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాము అని తెలిపారు. ఈ ఘటనలనీ, నిర్బంధాలనీ, నియంతృత్వాన్ని ప్రజాస్వామిక వాదులు, మేధావులు, విద్యార్థులు ఖండిరచాని ఎస్ఎఫ్ఐ, పి డి ఎస్ యు జిల్లా కమిటి కోరుతుంది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, పిడిఎస్యు నాయకులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్సీఏ, సన్రైజర్స్ వివాదం

మొదటిపేజీ తరువాయి..

కొన్ని వార్తలు చక్కర్లు కొట్టాయి. ఇకపోతే ఈ విషయంపై తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. ఎస్ఆర్హెచ్ యాజమాన్యాన్ని వేధింపులకు గురిచేసి పాసులు అడిగిన విషయంపై సీఎంఓ కార్యాలయం అధికారులు వివరాలు సేకరించారు. ఈ నేపథ్యంలో ఎస్ఆర్హెచ్ యాజమాన్యాన్ని పాసుల విషయంలో ఐఊఆ బెదిరించిందో లేదో అనే అంశంపై విజిలెన్స్ ఎంక్వయిరీకి ఆదేశించారు. ఈ అంశాన్ని విచారణ జరపాల్సిందిగా విజిలెన్స్ డిజి కొత్తకోట శ్రీనివాస్ రెడ్డికి ఆదేశాలు జారీ చేసారు. అయితే, ఎస్ఆర్హెచ్ యాజమాన్యాన్ని పాసుల కోసం ఇబ్బంది పెడితే చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్ హెచ్చరికలు చేసారు. ఐపీఎల్ టికెట్లు, పాస్ల కోసం హెచ్సీఏ వేధిస్తోందని ఎస్ఆర్హెచ్ ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఉచిత టికెట్ల కోసం హెచ్సీఏ నుంచి ఎదురవుతున్న బెదిరింపుల నేపథ్యంలో తీవ్ర ఆందోళన చెందినట్లు హెచ్సీఏ కోశాధికారికి సన్రైజర్స్ ప్రతినిధి రాసిన లేఖ వెలుగులోకి వచ్చింది.ఒప్పందం ప్రకారం హెచ్సీఏకు 10శాతం కాంప్లిమెంటరీ టికెట్లు- కేటాయిస్తున్నామని, 50 సీట్ల సామర్థం ఉన్న ఎఫ్ 12ఏ కార్పొరేట్ బాక్స్ టికెట్లు- కూడా అందులో భాగమేనని ఆయన లేఖలో పేర్కొన్నారు. కానీ, ఈ ఏడాది దాని సామర్థం 30 మాత్రమే అని పేర్కొంటూ... అదనంగా మరో 20 టికెట్లు- కేటాయించాలని అడిగారని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే గత మ్యాచ్ సందర్భంగా ఎఫ్-3 బాక్సుకు తాళాలు వేశారని తెలిపారు. ఈ వ్యవహారం సీఎం రేవంత్రెడ్డి దృష్టికి వెళ్లడంతో హెచ్సీఏ తీరుపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హెచ్సీఏపై వస్తున్న ఆరోపణలపై విచారణ జరపాలని విజిలెన్స్ అధికారులను ఆదేశించారు. ఐపీఎల్ 2025 సీజన్కు సంబంధించి హెచ్సీఏకు ఒప్పందం ప్రకారం 10శాతం ఉచిత టిక్కెట్లు ఇవ్వాల్సి ఉంటుంది. అందులో భాగంగా 50 టిక్కెట్ల సామర్థం ఉన్న కార్పొరేట్ బాక్స్ను హెచ్సీఏకు కేటాయించారు. కానీ ఈ ఏడాది, ఆ బాక్స్ సామర్థం 30కి తగ్గిందని చెప్పి, అదనంగా మరో 20 టిక్కెట్లు ఇవ్వాలని హెచ్సీఏ డిమాండ్ చేసింది. దీనిపై చర్చిద్దాం అని ఎస్ఆర్హెచ్ ప్రతినిధులు సూచించగా.. ఒక మ్యాచ్ సందర్భంగా హెచ్సీఏ అధికారులు వారి కార్పొరేట్ బాక్స్కు తాళం వేశారు. చివరకు 20 టిక్కెట్లు ఇస్తేనే తాళం తీస్తామని హెచ్సీఏ ఒత్తిడి తెచ్చిందని ఆరోపణలు వచ్చాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ఎస్ఆర్హెచ్ జనరల్ మేనేజర్ శ్రీనాథ్ హెచ్సీఏ కోశాధికారి శ్రీనివాస్ రావుకు లేఖ రాసినట్లు తెలుస్తోంది. ఈ లేఖలో గత రెండు సంవత్సరాలుగా హెచ్సీఏ పాసులు ఇచ్చినా సరే.. అదనంగా మరికొన్నిపాసులు ఇవ్వాలని వేధిస్తోందని ఆరోపించారు. ఉప్పల్ స్టేడియంలో ఆడడం ఇష్టం లేకుండా హెచ్సీఏ ప్రవర్తిస్తున్నట్లు అనిపిస్తోందని.. ఈ విషయాన్ని బీసీసీఐ, తెలంగాణ ప్రభుత్వం, ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్తో చర్చించి మరొక హోమ్



గ్రౌండ్ కోసం ఆలోచించాల్సి రావొచ్చని పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై హెచ్సీఏ వెంటనే స్పందించింది. ఎస్ఆర్హెచ్ యాజమాన్యం అధికారిక ఇమెయిల్ ద్వారా తమకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని పేర్కొంది. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు అసత్యమని, కొందరు గుర్తుతెలియని వ్యక్తులు హెచ్సీఏ ప్రతిష్ట దెబ్బతీసేందుకు ఈ రకమైన ప్రచారం చేస్తున్నారని హెచ్సీఏ అధ్యక్ష కార్యాలయం తెలిపింది. సోషల్ మీడియా, పలు వెబ్సైట్లలో ప్రచారమ వుతున్న వార్తల్లో వాస్తవం లేదని అధికారులు అంటున్నారు. ఒకవేళ నిజంగానే ఈమెయిల్స్ వచ్చుంటే.. ఆ సమాచారం హెచ్సీఏ లేదా ఎస్ఆర్హెచ్ అధికారిక ఈమెయిల్స్ నుంచి కాకుండా గుర్తు తెలియని ఈమెయిల్స్ నుంచి లీక్ చేయడం వెనుకున్న కుట్ర ఏంటి?. హెచ్సీఏ-ఎస్ఆర్హెచ్ ప్రతిష్టను తీసేందుకు కొందరు పనిగట్టు- కొని చేస్తున్న దుష్ప్రచారమని అన్నారు. ఈ -మెయిల్స్ నకిలీవా, నిజమైనవా? తెలుసుకోవడానికి ఎస్ఆర్హెచ్ నుంచి కూడా మీడియా స్పష్టమైన వివరణ తీసుకోవాలని హెచ్సీఏ అధ్యక్ష కార్యాలయం పేర్కొంది.

## ఈనెల 14న పబ్లిక్ హాలిడే

మొదటిపేజీ తరువాయి..

సమానత్వం కోసం కొత్త శకాన్ని స్థాపించిన బాబా సాహెబ్ డాక్టర్ భీమ్రావ్ అంబేద్కర్ జయంతిని ప్రభుత్వ సెలవుదినంగా ప్రకటినట్లు తన ఖాతాలో పోస్ట్ చేశారు. బీఆర్ అంబేద్కర్ జయంతిని జాతీయ సెలవుదినంగా ప్రకటించడం పట్ల ప్రధాని మోదీ అంకిత భావం గుర్తించాలని ఆయన అన్నారు. దేశ ప్రజల మనోభావాలను గౌరవించి ప్రదాని మోదీ ఈ నిర్ణయం తీసుకున్నారని గజేంద్ర సింగ్ షెకావత్ పేర్కొన్నారు. కాగా అంబేద్కర్పై బీజేపీ, కాంగ్రెస్ మధ్య ఇటీవల తీవ్ర ఘర్షణ నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బీఆర్ అంబేద్కర్ జయంతిని జాతీయ సెలవు దినంగా పాటించాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. కాగా డాక్టర్ భీమ్రావ్ రామ్జీ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్లోని మోవ్లో జన్మించారు. నవ భారతాన్ని రూపొందించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. దళిత ప్రజల మనుగడ కోసం ఆయన ఏకంగా భారత రాజ్యాంగాన్ని రచించి దేశ చరిత్రలో నూతన శకం రూపొందించారు.

# హైదరాబాద్లో వాన్గార్డ్ పెట్టుబడులు



మొదటిపేజీ తరువాయి..

నేతృత్వంలో కంపెనీ ప్రతినిధి బృందం ఈ చర్చల్లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రితో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో ఉన్నారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల అనంతరం హైదరాబాద్లో జీసీసీ ఏర్పాటు నిర్ణయాన్ని ఆ సంస్థ ప్రకటించింది. ఈ ఏడాది చివరి నాటికి హైదరాబాద్లో తమ జీసీసీ కార్యాలయాన్ని అధికారికంగా ప్రారంభించనున్నట్లు తెలిపింది. రాబోయే నాలుగు సంవత్సరాల్లో 2,300 మంది ఉ ద్యోగులను నియమించుకోవాలని లక్ష్యంగా నిర్ణయించింది.

వాన్గార్డ్ ప్రపంచంలో పేరొందిన పెట్టుబడి సంస్థ. ప్రపంచ వ్యాప్తంగా సుమారు 10 ట్రిలియన్ డాలర్ల విలువైన ఆస్తులను ఈ కంపెనీ నిర్వహిస్తుంది ప్రపంచ వ్యాప్తంగా 50 మిలియన్లకు పైగా పెట్టుబడిదారులకు తమ సేవలు అందిస్తుంది. హైదరాబాద్లో వాన్ గార్డ్ ఏర్పాటు చేసే కేంద్రం ఇన్నోవేషన్ హబ్గా పనిచేయనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్, మొబైల్ ఇంజనీరింగ్ వంటి అధునాతన సాంకేతిక రంగాల్లో అందుకు అవసరమైన ఇంజనీర్లను తక్షణమే నియమించుకోవాలని ఎ÷-లాన్ చేస్తోంది. హైదరాబాద్ లో వాన్ గార్డ్ జీసీసీ ఏర్పాటుకు ముందుకు రావటం ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు.

తెలంగాణ రైజింగ్ విజన్లో భాగంగా హైదరాబాద్ను ప్రపంచ స్థాయి జీసీసీ గమ్య స్థానంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. వాన్గార్డ్ రాకతో ప్రపంచ స్థాయిలో హైదరాబాద్ మరింత బలపడుతుందని అన్నారు. మన దేశంలోని ప్రతిభను ఉపయోగించుకోవడానికి, సాంకేతిక నిపుణులకు ఉ ద్యోగ అవకాశాలను మెరుగుపరుస్తుందని అన్నారు. ప్రభుత్వం తరపున తగినంత సహకారం అందిస్తుందని కంపెనీ ప్రతినిధులకు భరోసా ఇచ్చారు.

హైదరాబాద్లో వైవిధ్యమైన ప్రతిభతో పాటు, జీవన నాణ్యత, సాంకేతిక నైపుణ్యం, ఆవిష్కరణలకు అనుకూలమైన వాతావరణముందని కంపెనీ సీఈవో సలీం రాంజీ అభిప్రాయపడ్డారు. వీటికి తోడుగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలతో హైదరాబాద్ను తమకు అనువైన చోటుగా ఎంచుకున్నా మన్నారు. తమ వినియోగదారులకు ప్రపంచస్థాయి సేవలను అందించటంతో పాటు ఏఐ, మొబైల్, క్లౌడ్ -టె-క్నాలజీలో ప్రతిభావంతులైన ఇంజనీర్లను అవకాశాలు కల్పించటం తమకు సంతోషంగా ఉ ందన్నారు.

## 2న ఢిల్లీలో బీసీ సంఘాల ధర్నా

మొదటిపేజీ తరువాయి..

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ఇతర మంత్రులు, బీసీ ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, వాకిటి శ్రీహరి, ఈర్లపల్లి శంకరయ్యలు పాల్గొని సంఘీభావం తెలియజేయనున్నారు. అన్ని రాజకీయ పార్టీల నేతలు, ప్రతిపక్ష పార్టీల ఎంపీలు కూడా ఇందులో పాల్గొననున్నారు.తెలంగాణ శాసనసభలో ఇటీవల బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే చట్టాన్ని 9వ షెడ్యూల్లో చేర్చాలని ఏప్రిల్ 2,3 తేదీల్లో కేంద్ర ప్రభుత్వ పెద్దలను, వివిధ పార్టీల నాయకులను కలిసి తెలంగాణ చేసిన కుల సర్వే వివరాలను వివరిస్తారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చేసిన చట్టానికి మద్దతు ఇవ్వాలని కోరనున్నారు. ఏప్రిల్ 2,3 తేదీల్లో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సహకారంతో వివిధ పార్టీ నేతలను కలిసి బీసీ రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు కోరనున్నట్లు- తెలంగాణ కాంగ్రెస్ బృందం ప్రకటించింది. బీసీ సంక్షేమ సంఘాలతో కలిసి మహాధర్నా చేపట్టి, పార్లమెంట్లో బీసీ రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని స్పష్టం చేసింది.



## ఆఫ్షోర్ మైనింగ్తో తీవ్ర నష్టం

మొదటిపేజీ తరువాయి..

రాహుల్ వాట్సాప్ ద్వారా షేర్ చేశారు. ఆఫ్షోర్ మైనింగ్ వల్ల సముద్ర జీవులకు ముప్ప వాటిల్లుతుంది. జీవరాశికి జరిగే నష్టాన్ని అంచనా వేయకుండానే మైనింగ్కు ప్రైవేటు టెండర్లను ఆహ్వానించడం పట్ల తాను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు రాహుల్ లేఖలో పేర్కొన్నారు. ఆఫ్షోర్ మైనింగ్కు స్థానికుల అభిప్రాయం, పర్యావరణ అధ్యయనాలు నిర్వహించకుండా అనుమతించడాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని మోడికి రాసిన లేఖలో రాహుల్ పేర్కొన్నారు. ??ఆఫ్షోర్ ఏరియాస్ మినరల్ (డెవలప్మెంట్ అండ్ రెగ్యులేషన్) సవరణ చట్టం 2023 తీవ్ర అభ్యంతరాలను ఎదుర్కొందని రాహుల్ తెలిపారు. కేరళ, గుజరాత్, అండమాన్ నికోబార్ దీవులలో గనుల మంత్రిత్వశాఖ 13 ఆఫ్షోర్ బ్లాక్లకు లైసెన్స్ మంజూరు చేసినప్పుడు ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా మత్స్యకారులు నిరసన చేశారు. అలాగే ఆఫ్షోర్ మైనింగ్ వల్ల ముఖ్యంగా కొల్లంలో వినాశకరమైన ప్రభావం చూపుతుందని కేరళ విశ్వవిద్యాలయం లోని అక్వాటిక్ బయాలజీ మరియు ఫిషరీస్ విభాగానికి చెందిన మెరైన్ మానిటరింగ్ ల్యాబ్ (ఎంఎంఎల్) నిర్వహిస్తున్న సర్వేలో వెల్లడైందని రాహుల్ పేర్కొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967